నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 18 | జనవరి | 2025 | పేజీలు : 19




## ఆగమోక్తంగా త్రిశూల స్నానం

కన్నుల పండువగా త్రిశూల స్నాన ఘట్టం

నేడు అగ్ని గుండాలు..

స్వామివారి గ్రామ పర్యటన




4 లో

# వరంగల్ తూర్పు నీదా..నాదా?





- తూర్పు కాంగ్రెస్ లో రాజుకుంటున్న ఆధిపత్య పోరు
- బలనిరూపన కోసం నేతల వర్గ రాజకీయం
- వర్గ పోరుకు సై అంటున్న చోటా లీడర్లు
- నిప్పు లేకుండానే రాజుకుంటున్న తూర్పు రాజకీయం
- కార్యకర్తలకు తలనొప్పిగా మారిన నాయకుల తీరు





## మహా కుంభాభిషేకం సరస్వతి పుష్కరాలు ఘనంగా నిర్వహించాలి

గోపురం పనులు త్వరగా పూర్తి చేయాలి

ఆలయ పరిసరాల్లో ముందస్తు ఏర్పాట్లు చేయాలి

భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

అధికారులు సమన్వయంతో పనిచేయాలి: కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి/కాళేశ్వరం మేజర్ న్యూస్: పవిత్ర పుణ్యక్షేత్రం కాళేశ్వరంలో ఫిబ్రవరి 7, 8, 9 తేదీల్లో జరిగే మహ కుంభాభిషేకం, మే లో జరిగే సరస్వతి పుష్కరాలు ఘనంగా నిర్వహిస్తామని కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మే15 నుండి 26 వరకు జరుగే సరస్వతీ పుష్కరాలు మిగతా 2లో..

2 లో



6 లో

## క్రీడా ప్రదర్శన స్ఫూర్తిగా నిలవాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

## అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలను అందించేందుకు కృషి చేయాలి

జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్




4 లో

## అర్జున అవార్డును అందుకున్న దీప్తి జీవాంజి

2 లో





2 లో

డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం

## ప్రతి ఒక్కరు కృషి చేయాలి

అటవీ ,పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

## అర్జున అవార్డును అందుకున్న దీప్తి జీవాంజి



పర్వతగిరి/వర్ధన్నపేట (జనవరి 17 )సూర్యా న్యూస్: పర్వతగిరి మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన దీప్తి జీవంజి ఇటీవల అర్జున అవార్డుకు ఎంపికైంది. శుక్రవారం రాష్ట్రపతి భవన్ లో జరిగిన జాతీయ క్రీడా అవార్డుల ప్రధాన ఉత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దీప్తి జీవంజి కి అవార్డును ప్రధానం చేశారు.పర్వతగిరి మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన దీప్తిని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు తెలంగాణ నుంచి మరింత మంది క్రీడాకారులు అంతర్జాతీయ పోటీలు రాణించేలా మెరుగైన స్పోర్ట్స్ పాలసీతో ముందుకు పోతున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు . వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు కల్లెడ గ్రామానికి చెందిన దీప్తి మరియు వాళ్ల కుటుంబ సభ్యులను అందరిని అభినందించారు

### లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమాన్ని

## విజయవంతం చేయాలి

### వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్





వర్ధన్నపేట జనవరి17(మేజర్ న్యూస్ సూర్య): ఎస్సి వర్గీకరణ అమలు కోసం జనవరి 20 వ తేదీన హన్మకొండ వేయి స్తంభాల గుడి నుండి అంబేద్కర్ విగ్రహం వరకు జరిగే సకల జనుల సంఘీభావ ర్యాలీలో మరియు ఫిబ్రవరి 7 వ తేదీన హైదరాబాద్ లో జరిగే భారీ లక్ష డప్పుల వేల గొంతుల కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# వరంగల్ తూర్పు నీదా...నాదా ?

వరంగల్ ప్రతినిధి జనవరి16 మేజర్ న్యూస్(సూర్య): వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీలో ఇద్దరు బలమైన నేతల మధ్య జరుగుతున్న ఆధిపత్య పోరు కిందిస్థాయి కార్యకర్తలకు తలనొప్పిగా మారుతోంది. ఇటీవల పార్టీలో జరుగుతున్న వరుస సంఘటనలు చూస్తుంటే ఎవరికి వారే సొంత వర్గం కూడగట్టుకోవడానికి దారి తీస్తున్నాయానేది ఒక కారణం అయితే, అంతర్గతంగా మాత్రం ఆధిపత్యం కోసం వర్గ పోరు కు ఆజ్యం పోస్తున్నారనేది బహిర్గతంగా చర్చనీయాంశంగా మారింది. ఒక్కరికి ఎక్కువ ఒక్కరికి తక్కువ కాదని నగరంలో పట్టు కోసం బాహాటంగానే జరుగుతున్న వర్గ రాజకీయ పెను మార్పుల పై నగరంలో సొంత పార్టీలోనే వాడివేడిగా చర్చ సాగుతోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి నేతల మధ్య జరుగుతున్న సంఘటనలు, బలాబలాలను నిరుపించుకోవడానికి తూర్పు కాంగ్రెస్ లో జిల్లా మండల స్థాయి డివిజన్ ప్రతి నిధులు మాజీ ప్రతి నిధులు గల్లిలోని చోటమోట లీడర్ల తో కావాలనే బల నిరూపణ రాజకీయాలు చేస్తున్నారని నగరంలో పలువురు చర్చించుకుంటున్నారు.

### తూర్పు రాజకీయం

నిప్పు లేకుండానే మంట రాజుకుంటున్న తూర్పు కాంగ్రెస్ లో బలమైన కారణాలు లేకపోలేదని పలువురు నగర ప్రజలు విశ్వసిస్తున్నారు. దానికి ప్రధాన కారణాలు కాంగ్రెస్ అధిష్టానం లీడర్ల పుట్టినరోజు వేడుకలను తన వర్గీయులతో, జిల్లా నాయకులతో కలిసి బస్వరాజు సారయ్య మంత్రికి సమాచారం ఇవ్వకుండానే వేడుకలను నిర్వహించడం, కొన్ని కార్యక్రమాలను సమాచారం ఇవ్వకుండానే నిర్వహించారనేది ఒక కోణం అయితే, కొండా మురళీధర్ రావు పోచమ్మ గుడి వద్ద బాహాటంగానే చేసిన ఘాటు వాక్యాలు, మంత్రి కార్యక్రమాలకు పిలువకపోడం వంటి పలు సంఘటనలు తూర్పు కాంగ్రెస్ వర్గ పోరుకు దారి తీసాయని పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అంటున్నారు. బలమైన కార్యకర్తలు, అభిమానులు సంపాదించుకోవడం కొండా దంపతులది ఎంత నిజమో గల్లీ కార్యకర్తలను లీడర్లుగా తయారు చేసిన పేరు ఘనత బస్వరాజు సారయ్య కు ఉన్నది అనేది జగమెరిగిన సత్యం.

### హస్తగతం ఎవరికో

ఈ మధ్యకాలంలో తూర్పు కాంగ్రెస్ లో జరుగుతున్న సంఘటనలు, మా అభిమాన నాయకుడు కష్టపడ్డ కార్యకర్తలను, నాయకులను కలవకపోవడంతో అసహనం చెందిన వారు సోషల్ మీడియాలో బహిర్గతంగా తేట తెల్లం చేసిన వీడియోలు, కొండ దంపతుల చుట్టూ జరుగుతున్న వరుస సంఘటనలతో ఉండగా, తూర్పు రాజకీయంలో ఇమడలేక, నిలబడ లేక ఉన్న లీడర్లు,అసంతృప్తి లీడర్లు సారయ్య తో చేతులు కలుపారా లేదా సమయం కోసం వేచి చూస్తున్న సారయ్య వచ్చిన అవకాశంలా భావించి వారిని చేరతీశారా..! అనేది మరో కోణమనేది ప్రధాన అంశంగా మారింది. ఈ మధ్యకాలంలో సీఎం రేవంత్ రెడ్డిని కలవడం వరంగల్ తూర్పు కాంగ్రెస్ లో జరుగుతున్న విషయాలపై చర్చించినట్టు విశ్వసనీయ సమాచారం. దానితో తూర్పు రాజకీయంలో దూకుడు పెంచాడని, మిల్లు కార్మికుల భవనం కూల్చివేత విషయంపై ఉన్నత అధికారులకు తన అనుచరులతో మిల్లు భూములను కాపాడాలని కోరడం వెనుక బలమైన కారణం లేకపోలేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. బస్వరాజు సారయ్య తన అనుచరుల బలంతో దైవ దర్శనాలకు వెళ్లి చర్చలు సాగించడం ఒక వైపు, కొండా దంపతులు తన అభిమాన బలంతో, పెద్దల అండదండలతో నిలబడటం మరో వైపు ఈ ఇద్దరి మధ్య రగులుతున్న తూర్పు రాజకీయంలో తూర్పు నీదా... నాదా...!అనే కోణంలో రాజకీయం నడుస్తుందని, తూర్పు కాంగ్రెస్ లో భగ్గుమంటున్న వర్గ చాణిక్య రాజకీయంలో పై చెయ్యి ఎవరిది అనే విషయం పై సొంత వర్గీయులే చర్చించుకుంటున్నారని వినికిడి.

## డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి



వరంగల్ ,జనవరి 17, మేజర్ న్యూస్ సూర్య: డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు డ్రగ్స్, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రజలను జాగృతం చేసేందుకు తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్రవ్యాప్త ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. వరంగల్ జిల్లాలో నిర్వహించబోయే డ్రగ్స్ వ్యతిరేక ప్రచార కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను మంత్రి సురేఖ శుక్రవారం సెక్రెటేరియట్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు పురుషోత్తం నారగోని, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, ములుగు జిల్లా అధ్యక్షుడు రాజు, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణ, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మహా కుంభాభిషేకం, సరస్వతి పుష్కరాలు ఘనంగా నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి..

ఫిబ్రవరి 7, 8, 9 తేదీల్లో జరిగే మహా కుంభాభి షేకం కార్యక్రమాలు నిర్వహణ,ఆలయ అభివృద్ధి పనులపై శుక్రవారం కాళేశ్వరం ఈఓ కార్యాలయంలో దేవస్థానం, పోలీస్, రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, వైద్య శాఖల జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ కాళేశ్వర దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే మహా కుంభాభిషేకానికి సుమారు 20 వేల వరకు భక్తులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.గోపురం పనులు పూర్తి చేయాలని దేవస్థానం అధికారులను ఆదేశించారు. సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా మరుగుదొడ్లు, లైటింగ్, దుస్తులు మార్చుకొనే గదులు, స్నానాలు చేయడానికి కుళాయిలు, ఘాట్స్, రహదారుల మరమ్మతులు, వాహనాల పార్కింగ్ స్థలాల ఏర్పాట్లపై అధికారులకు చేయాల్సిన పనులపై దిశానిర్దేశం చేశారు. పెండింగ్ ఉన్న పనులను అన్నిశాఖల అధికారులతో సమన్వయంతో త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. పుష్కరాలు నిర్వహణకు అన్ని శాఖల అధికారులు మాస్టర్ ప్లాన్ తయారు





చేయాలని సూచించారు. చేపట్టాల్సిన పనులకు సంబంధించి ఇచ్చిన నివేదికల్లో మార్పులు, చేర్పులు ఉంటే ప్రతిపాదనలు పంపాలని సూచించారు. సరస్వతి పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు ఏప్రిల్ 30వ తేది వరకు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు ఇచ్చిన నివేదికలు ఆధారంగా తయారు చేసిన ప్రణాళికలపై ఆర్కిటెక్చర్ జి.ఎస్.వి సూర్యనారాయణ మూర్తి వివరించారు. మే15 నుండి 26 వరకు నిర్వహించే సరస్వతి పుష్కరాలకు అన్నిప్రణాళిక బద్ధంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని పుష్కరఘాట్ల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. గోదావరి నదిలోకి వెళ్ళడానికి అనువుగా తాత్కాలిక రోడ్డు నిర్మించాలని తెలిపారు. వీఐపీ ఘాట్ నుండి పుష్కర ఘాట్లను అనుసంధానం చేసే విధంగా తాత్కాలిక రోడ్డు నిర్మించాలని తాత్కాలిక రోడ్డు నిర్మాణానికి రైతులను సంప్రదించి పుష్కరాల వరకు రహదారి నిర్మాణానికి అవకాశం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.పుష్కరాలకు పెద్ద ఎత్తున భక్తులు వాహనాలలో వచ్చే అవకా



శం ఉంటుందని పార్కింగ్ సౌకర్యం కల్పించాలని తెలిపారు.వీఐపీ ఘాట్ వద్ద ఉన్న రోడ్డును సైతం విస్తరణ చేయాలని రైతులతో మాట్లాడి రెండు వైపులా వాహనాలు వెళ్లేందుకు తాత్కాలిక రోడ్డు నిర్మాణం చేపట్టాలని తెలిపారు. గోదావరి నది ప్రమాదాలు జరగకుండా ప్రమాదం హెచ్చరికల సూచిక బోర్డులతో కూడిన ఇనుప ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఆర్ అండ్ బి నుండి గంగారం క్రాస్, కాళేశ్వరం వరకు రోడ్డును మరమ్మత్తు చేసి అందుబాటులోకి తేవాలని, ప్రమాదాలు జరగకుండా సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహణకు తాత్కాలికంగా పారిశుద్య ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం తాత్కాలిక బస్ స్టాండ్ ఏర్పాటు స్థలం, వీఐపీ ఘాట్, ప్రధాన ఘాట్ నుండి వీఐపీ ఘాట్ వరకు రహదారి నిర్మాణం, మెయిన్ రోడ్డు నుండి ఘాట్ వరకు రెండు వరుసల రహదారి నిర్మాణం చేపట్టే పనులను పరిశీలించారు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఎస్పీ బోనాల కిషన్, డిపిఓ నారాయణ రావు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖల అధికారులు, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా కత్తి రమేష్



కమలాపూర్ జనవరి 17 మేజర్ న్యూస్ సూర్య : హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా మా దన్నపేట గ్రామానికి చెందిన కత్తి రమేష్, కమలాపూర్ టౌన్ అధ్యక్షుడిగా ఎడ్ల వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొండం శ్రీనివాస్ లను ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు నియమించినట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్యామ్ యాదవ్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం వారికి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన రాజ్యాధికారం కోసం తమ వంతు పాత్ర పోషిస్తామని, మండలంలో బీసీలనంత ఒక్కతాటిపై తీసుకువచ్చి ఉద్యమిస్తామని తెలిపారు. తమ నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## సహ చట్టం వజ్రాయుధం లాంటిది

### సహ చట్టం క్యాలెండర్ ఆవిష్కరించిన టేకుమట్ల తహశీల్దార్ విజయలక్ష్మి



టేకుమట్ల జనవరి 17 మేజర్ న్యూస్ సూర్య : సమాచార హక్కు చట్టం వజ్రాయుధం లాంటిదని, తప్పు చేసిన వ్యక్తులను, వ్యవస్థలను దోషిగా గుర్తించడం కోసం సమాచార హక్కు చట్టం ప్రతి సామాన్య పౌరుడికి ఎంతగానో ఉపయోగపడుతుందని తహసిల్దార్ కే విజయలక్ష్మి శుక్రవారం అన్నారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల తహ శీల్దార్ కార్యాలయంలో యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టిఐ (యుఎఫ్) క్యాలెండర్ ను ఆవిష్కరించిన తహశీల్దార్ కె విజయలక్ష్మి మాట్లాడుతూ అవినీతి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ తన వంతు కృషి చేయాలని, అవినీతిని అడ్డుకట్ట వేయటంలో సమాచార హక్కు చట్టం ఒక ఆయుధంగా ఉపయోగపడుతుందని, పాలనలో పారదర్శకత పెరుగుతుందని అధికారులు జవాబుదారీతనంతో ఉండాలని, అవినీతి నిర్మూలనలో యువత నడుం బిగించాలని తహ శీల్దార్ కే విజయలక్ష్మి అన్నారు. ఆర్టిఐ జిల్లా కమిటీ ఉపాధ్యక్షుడు మార్క శరత్ బాబు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో వజ్రాయుధంగా ఉపయోగపడుతుందని, ప్రభుత్వ అధికారులు సమయపాలన పాటించాలని నిబద్ధతతో పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్, సీనియర్ అసిస్టెంట్ విజయ్ తహ శీల్దార్ కార్యాలయ సిబ్బంది ఆర్టిఐ మండల కమిటీ సభ్యులు అడగాని. జగన్ మోహన్ రావు, రిటైర్డ్ వీఆర్వో రాజిరెడ్డి, జంగపల్లి. సమ్మయ్య, బీన వేని. ఓదెలు, మురళీమోహన్, బోనగిరి. తిరుపతి, శ్రీధర్, అజయ్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలి

### సంక్షేమ పథకాల ఎంపిక సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

### అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



టేకుమట్ల జనవరి 17 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలైన ఆహార భద్రత కార్డు ( రేషన్ కార్డు) లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు లాంటి సంక్షేమ పథకాలలో అర్హులను గుర్తించి పారదర్శకంగా జాబితాలు తయారుచేసి ప్రభుత్వానికి సమర్పించాలని, సంక్షేమ పథకాల ఎంపిక సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ పి అశోక్ కుమార్ శుక్రవారం అన్నారు. ఈ సందర్భంగా టేకుమట్ల మండలంలోని అంకుశాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న సర్వేను అదనపు కలెక్టర్ పి అశోక్ కుమార్, డిసిఎస్ఓ శ్రీనాథ్ సందర్శించి సర్వేను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు నిర్వహిస్తున్న సర్వేలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని,



ప్రతి గ్రామ పంచాయతీ నందు పరిశీలన నిమిత్తం క్షేత్రస్థాయిలో సర్వే టీమ్లను ఏర్పాటు చేయడం జరిగిందని, అర్హులైన లబ్ధిదారుల ఎంపిక అనంతరం గ్రామసభల ద్వారా ఆమోదం పొందుటకు సంబంధిత జాబితాలు పారదర్శకంగా ఉండాలని సర్వే టీం లకు పలు సూచనలు సలహాలు చేశారు. రైతు భరోసా నిమిత్తం నిర్వహిస్తున్న సర్వేలో సాగులో ఉన్న భూములను మాత్రమే పరిగణలోకి తీసుకోవాలని, సాగు లో లేకుండా ఉన్న భూములను రైతు భరోసా పథకానికి ఎంపిక చేయరాదని రెవిన్యూ అధికారులకు జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ సూచించారు .ఈ కార్యక్రమంలో టేకుమట్ల తహసిల్దార్ కె విజయలక్ష్మి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పనస అనిత, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్, గ్రామపంచాయతీ కార్యదర్శి నరేష్, వ్యవసాయ విస్తరణ అధికారి భరత్ కుమార్, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సాంకేతిక సహాయకులు వినీల గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో కొనసాగుతున్న నాలుగు పథకాల సర్వే

గణపురం రూరల్, జనవరి 17 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల సర్వే మండలంలో కొనసాగుతుంది. శుక్రవారం చెల్పూర్ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి ముక్కెర హేమంత్, రెవెన్యూ సిబ్బంది అశోక్ లు సర్వేలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాలుగు పథకాలపై సమాచారాన్ని సేకరిస్తున్నారు. ఈనెల 20 వరకు కొనసాగనున్న సర్వే ప్రక్రియలో అన్ని శాఖల అధికారులు పాల్గొంటున్నారు. అదేవిధంగా 21 నుండి 24 వరకు గ్రామ సభలు జరగనున్నాయి.




# డప్పు కళాకారుల మండల కమిటీ ఎన్నిక



కమలాపూర్ జనవరి 17 మేజర్ న్యూస్ సూర్య : ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శుక్రవారం కమలాపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డప్పు కళాకారుల మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డప్పు కళాకారుల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కన్వీనర్ గా అంకిల్ల రామస్వామి మాదిగ, కో కన్వీనర్ గా మంగలి చిరంజీవి మాదిగ, కార్యవర్గ సభ్యులుగా పుల్ల అనిల్ మాదిగ, ఎలుకటి పౌలు మాదిగ, మాట్ల మొగిలి మాదిగ, శనిగరపు మొగిలి మాదిగ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిల్ల రాజు మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకై జరుగుతున్న పోరాటంలో డప్పు కళాకారులు తమవంతు పాత్ర పోషించాలని కోరారు. మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరగబోయే వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శన లో పాల్గొనాలన్నారు. తెలంగాణ స్వరాష్ట్ర సహకారం కోసం కాలుకు గజ్జ కట్టి సంకన డప్పేసి ఊరురా తిరుగుతూ ప్రజలను చైతన్యం చేసిన డప్పు కళాకారులు ఇప్పుడు మంద కృష్ణ మాదిగ చేస్తున్న ఎస్సీ వర్గీకరణ పోరాటంలో కాలుకు గజ్జ కట్టి సంకన డప్పేసి వర్గీకరణ వ్యతిరేకుల గుండెల్లో రైళ్లు పరుగెత్తేలా దరువెయ్యాలన్నారు. ఈ నెల 20 వ తేదీన హనుమకొండ జిల్లాలో జరిగే వెయ్యి గొంతులు లక్ష డప్పుల జిల్లా సన్నాహాక మహా ప్రదర్శన కార్యక్రమంలో డప్పు కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. డప్పు కళాకారుల కమిటీ కన్వీనర్ రామస్వామి మాదిగ మాట్లాడుతూ తమ నియమాకానికి సహకరించిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ జిల్లా ఉపాధ్యక్షులు చిలువేరు సంపత్ మాదిగ, జిల్లా నాయకులు శనిగరపు రవీందర్ మాదిగ పాల్గొన్నారు.

## రైతు భరోసా పథకానికి లబ్ధిదారుల ఎంపిక పక్కాగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



కాటారం, జనవరి 17, మేజర్ సూర్య న్యూస్: రైతు భరోసా స్కీమను పకడ్బందీగా అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం కాటారం మండలం లోని కొత్తపల్లి గ్రామపంచాయతీలో అధికారులు గ్రామంలో రైతు భరోసా రేషన్ కార్డు ఎంపికపై గ్రామంలో జరుగుతున్న సర్వే జిల్లా కలెక్టర్ విలువైన సూచనలు పాటించవలసిన నిబంధనలు తెలియపరిచారు తెలంగాణ ప్రభుత్వం రైతులకు రైతు భరోసా సాగు భూమికి ఇచ్చే ఉద్దేశంతో అధికారులతో సర్వే చేయించారు అలాగే రైతు భరోసా పారదర్శంగా ఉండాలని ప్రభుత్వ భావించింది రేషన్ కార్డులు కూడా అర్హత ఉన్న ప్రతి కుటుంబం కి కార్డు ఇవ్వాలని సూచించారు రేషన్ కార్డులు పేర్లు చేర్చడం చనిపోయిన వారి తొలగించడం కొత్త కార్డు లేని వారికి ఇవ్వాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అడ్డూరి బాబు, డిప్యూటీ తాసిల్దార్ మార్క రామ్మోహన్ గౌడ్ , మండల పంచాయతీ అధికారి వీరస్వామి, వ్యవసాయ శాఖ అధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆగమోక్తంగా త్రిశూల స్నానం



భీమదేవరపల్లి, జనవరి 17(మేజర్ న్యూస్ సూర్య): వీరభద్రా శరభ... శరభ అంటూ నినాదాలు మారుమోగాయి. కోనేరులో స్వామివారిని అర్చకులు స్నానమాచరింప జేస్తున్నంత సేపు ఆ ఘట్టాన్ని తిలకించిన భక్తులు తన్మయత్వంతో పులకించిపోయారు. కొత్తకొండ భద్ర కాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో త్రిశూల స్నాన ఘట్ట కార్యక్రమం భక్తజన సందోహాల మధ్య శుక్రవారం వైభవోపేతంగా జరిగింది. ఆలయంలో గణపతిపూజ, గవ్యాతం, మహా పూర్ణాహుతి, అవభృతం, త్రిశూల స్నాన కార్యక్రమాలను యాగ్నికులు, అర్చకులు శాస్త్రోక్తంగా, ఘనంగా నిర్వహించారు. వీరభద్రస్వామి పల్లెర కార్యక్రమాన్ని రాయచోటి వీరశైవులు, యాగ్నికులతో పాటు వీరభద్రస్వామి దేవాలయ అర్చకులు నిర్వహించారు. త్రిశూల స్నానమాచరించడం ద్వారా శరీర, శత్రుపీడ నివారణ జరుగుతుందని భక్తుల ప్రగాఢ నమ్మకం. కాగా వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామివారి దర్శనం కోసం బారులు దీరారు. ఈ కార్యక్రమంలో జాతర చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, ఈవో కిషన్ రావు, సీఐ పులి రమేష్, ఎస్ఐ సాయిబాబు, ధర్మకర్తల మండలి, అర్చకులు కంచనపల్లి రాజయ్య, మొగిలిపాలెం రాంబాబు, వీరభద్రయ్య, తాటికొండ వినయ్ శర్మ, శ్రీకాంత్, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

**నేడు అగ్ని గుండాలు..** వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో చివరి ఘట్టమైన అగ్నిగుండాల కార్యక్రమాన్ని శనివారం తెల్లవారు జామున 4 గంటలకు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో కిషన్ రావు తెలిపారు. ముందుగా వీరభద్ర స్వామికి అభిషేకం నిర్వహించిన అనంతరం, హైదరాబాద్ కు చెందిన భంగిమటం పరమేశ్వరయ్య ఆధ్వర్యంలో అగ్ని గుండాల కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అనంతరం సాయంత్రం స్వామివారి గ్రామ పర్యటనతో బ్రహ్మోత్సవాల ప్రధాన ఘట్టాలు ముగియనున్నాయి.



# అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలను అందించేందుకు కృషి చేయాలి

### జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్

హనుమకొండ ప్రతినిధి ,జనవరి 17, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ పథకాలు అర్హులైన షెడ్యూల్ కులాలకు చెందిన లబ్ధిదారులకు అందాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో షెడ్యూల్ కులాలకు అందిస్తున్న వివిధ పథకాలు, కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా పరిధిలోని మండలాలు, షెడ్యూల్ కులాల జనాభా, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు, బ్యాక్ లాగ్ ఉద్యోగాలు, ప్రమోషన్లు, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరు చేసిన రుణాలు, శిక్షణ కార్యక్రమాలు, దళిత బంధు, ఎస్సీ స్టడీ సర్కిల్ శిక్షణ కార్యక్రమాలు, సంక్షేమ హాస్టల్స్, బెస్ట్ ఆవైలబుల్ స్కీమ్, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం, వైద్య ఆరోగ్య, ఉపాధి హామీ, పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాలకు అందించే వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, తదితర అంశాల గురించి సంబంధిత శాఖల అధికారులు జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ కు వివరించారు. సంబంధిత శాఖల అధికారులతో ఆయా పథకాల అమలు తీరుతెన్నుల గురించి సుదీర్ఘంగా చర్చించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలు క్షేత్రస్థాయిలో ఏ విధంగా అమలు చేస్తున్నారని వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ మాట్లాడుతూ షెడ్యూల్ కులాలు అభివృద్ధి చెందే విధంగా రుణాలను అందించి ప్రోత్సహించాలన్నారు. సకాలంలో సబ్సిడీ రుణాలు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. లబ్ధిదారులకు సబ్సిడీ రుణాల మంజూరులో జాప్యం లేకుండా చూసుకోవాలన్నారు. సబ్సిడీ రుణాలు సకాలంలో అందకపోవడం వలన షెడ్యూల్ కులాల లబ్ధిదారుల సిబిల్ స్కోర్ తగ్గిపోవడం జరుగుతుందని, ప్రభుత్వం, అధికారులు సబ్సిడీ రుణాలు సకాలంలో అందే విధంగా కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఫసల్ బీమా యోజన పథకాన్ని ఎంతమంది రైతులు జిల్లాలో సద్వినియోగం చేసుకుంటున్నారనే వివరాల జాబితాను తమకు సమర్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు





అందిస్తున్న సంక్షేమ పథకాలను గురించి క్షేత్రస్థాయిలో తెలియజేయాలన్నారు. ప్రైవేటు రంగంలో ఉద్యోగాల కల్పనలో కూడా షెడ్యూల్ కులాలకు రిజర్వేషన్ ప్రకారం ఉద్యోగ అవకాశాలను కల్పించాలన్నారు. షెడ్యూల్ కులాలలో ఔత్సాహికులను పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా అధికారులు ప్రోత్సహించాలన్నారు. పేద దళితులు ఆర్థికాభివృద్ధిని సాధించేందుకు అధికారులు తోడ్పాటు అందించాలన్నారు. న్యాయవిద్యను అభ్యసించే షెడ్యూల్ కులాలకు చెందిన వారికి ప్రభుత్వ సహాయం అందుతున్న విషయాన్ని పబ్లిసిటీ ద్వారా ప్రజలకు తెలియజేయాలన్నారు. జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ డాక్టర్ సునీల్ కుమార్ బాబు మాట్లాడుతూ షెడ్యూల్ కులాలకు చెందిన వ్యక్తులు భూ, ఎస్సీ ఎస్టీ కేసుల, తదితర ఫిర్యాదులను జాతీయ ఎస్సీ కమిషన్ స్వీకరిస్తుందన్నారు. న్యాయపరమైన విశేష అధికారాలు జాతీయ ఎస్సీ కమిషన్ కు ఉన్నాయన్నారు. దేశవ్యాప్తంగా సేవలందించే జాతీయ ఎస్సీ కమిషన్ లో తెలంగాణ నుంచి వడ్డేపల్లి రామచందర్ నియమితులు కావడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి పథకాలను అర్హులైన షెడ్యూల్ కులాల లబ్ధిదారులకు అందించే విధంగా కృషి చేస్తామన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు షెడ్యూల్ కులాలకు ప్రభుత్వ పథకాలు క్షేత్ర స్థాయిలో అందుతున్నాయా లేదా అనేది తెలుసుకునేందుకు జిల్లాల వారీగా సమీక్ష సమావేశాలను నిర్వహించాలని ఆదేశించారని తెలిపారు. సంక్షేమ పథకాలు, కేంద్రం నుండి వచ్చే ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు, తదితర అంశాలను చర్చించినట్లు పేర్కొన్నారు. సమీక్షా సమావేశంలో జిల్లాలో బ్యాక్ లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. హనుమకొండ జిల్లాలో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల కు ప్రభుత్వం కేటాయించిన అసైన్డ్ ల్యాండ్ వేరే వ్యక్తులు రిజిస్ట్రేషన్ చేసుకున్నా, సాదా బైనామా ద్వారా వేరే వ్యక్తులు చేయించుకున్నా అది చట్టబద్ధత కాదన్నారు. ఎస్సీ ఎస్టీలకు ఇచ్చిన అసైన్డ్ భూములకు లబ్ధిదారుల కుటుంబ సభ్యులే అసలైన హక్కుదారులు అని అన్నారు. ఇదే విషయాన్ని పోలీసు, రెవెన్యూ అధికారులకు తెలియజేసినట్లు చెప్పారు ఎస్సీ, ఎస్టీలకు సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలన్నారు.

# అపోహలు నమ్మొద్దు

### డిజిటల్ అరెస్ట్ ఉండదు

### అనవసరమైన లింకులు ఓపెన్ చేయొద్దు

### సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### అధికారిక వెబ్ సైట్లనే ఉపయోగించాలి

### జిల్లా పోలీసులు ప్రజలను చైతన్యం చేస్తున్నారు

### జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 17 మేజర్ న్యూస్: ఇటీవల వివిధ ప్రభుత్వ ఏజెన్సీల పేరుతో డిజిటల్ అరెస్ట్ పేరుతో సైబర్ నేరగాళ్లు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, ఇలాంటి అపోహలను నమ్మొద్దని డిజిటల్ అరెస్ట్ ఉండదని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు లాటరీలు, రివార్డులు, జాబ్స్, కమీషన్లు, డిస్కౌంట్లు,వివిధ రకాల పేరుతో సులభంగా డబ్బు సంపాదించుకోవచ్చని ఆశచూపి మోసం చేస్తున్నారని, మొబైల్కు వచ్చిన ఓటీపీ ఎవరికి చెప్పొద్దనీ,అనవసర సమయాల్లో ఇంటర్నెట్ ఆఫ్ చేయడం మంచిదనీ, గుర్తు తెలియని వ్యక్తులు పంపిన లింకులను ఎట్టి పరిస్థితుల్లో క్లిక్ చేయకూడదనీ, అధికారిక వెబ్సైట్లను మాత్రమే ఉపయోగించుకోవాలని ఎస్పి సూచించారు. సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత విషయాలు అప్లోడ్ చేయొద్దని అన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా ఉండాలంటే అప్రమత్తతే ఆయుధమని ఎస్పీ పేర్కొన్నారు. మొబైల్ ఫోన్లు, వ్యక్తిగత ఈమెయిల్, వాట్సాప్ లలో వచ్చే అనుమానస్పద లింకులు సందేశాలతో స్పందించొద్దని, ఎక్కువ డబ్బు ఆశ చూపే వారిపట్ల అలర్ట్ గా ఉండాలని, ఎస్పి కిరణ్ ఖరే పేర్కొన్నారు. ప్రభుత్వ దర్యాప్తు సంస్థల పేరుతో ఎవరైనా వీడియో కాల్ లలో భయపెడితే భయపడద్దని, నేరుగా పోలీసులను సంప్రదించాలని ఎస్పీ సూచించారు. ఎలాంటి నేరంలోనైనా డిజిటల్ అరెస్టులు ఉండవని, అలా ఎవరైనా బెదిరించారంటే, మోసం చేస్తున్నట్లే అని, అయితే ఏ పరిస్థితుల్లోనూ నగదును ఇతరుల ఖాతాలోకి బదిలీ చేయొద్దన్నారు. సైబర్ నేరాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా పోలీసులు గ్రామాల్లో, పాఠశాలు, కళాశాల్లో అవగాహన కల్పిస్తున్నారనీ, సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వారు వెంటనే 1930 టోల్ఫ్రీ నంబర్కు కాల్ చేసి వివరాలు తెలియజేస్తే 24 గంటల్లో డబ్బు తిరిగి వచ్చే అవకాశం ఉందని, సైబర్ నేరానికి గురైతే వెంటనే పోలీసులను ఆశ్రయించాలని ఎస్పి సూచించారు.

# ప్రజల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ లక్ష్యం





**నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించాలి**

**24 గంటలు వైద్యులు, సరిపడా మందుల నిల్వలు అందుబాటులో ఉండాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్**

స్టేషన్ ఘన్ పూర్, జనవరి 17, మేజర్ న్యూస్ సూర్య: ప్రజల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గ పరిధిలో గల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని ఓపీ వార్డు, ఐపీ వార్డు, ఏఎన్సీ క్లినిక్ ను, సందర్శించి, ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందిస్తున్న వైద్య సదుపాయాలు, రోగుల వివరాల గురించి, వైద్యులు, నర్సులు, సిబ్బంది హాజరును అడిగి తెలుసుకున్నారు.రోగులతో మాట్లాడి వారి ఆరోగ్యం గురించి ఆరా తీశారు. ఆరోగ్య కేంద్రంలో ఎప్పుడు చేరారు, ఏం అయ్యింది, ఆరోగ్య పరిస్థితి ఇప్పుడు ఎలా ఉంది, కేంద్రంలో అందించే భోజనం ఎలా ఉంది, మందులు సమయానుగుణంగా వేస్తున్నారా, టెస్టులకు వచ్చి ఎంతసేపు అవుతుంది అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం చాలా విలువైందని, ఎంతో జాగ్రత్తగా కాపాడుకోవాలని రోగులకు సూచించారు. ఈ మేరకు వారు సమాధానమిస్తూ ప్రస్తుతం ఆరోగ్యం బాగుందని, ఎటువంటి ఇబ్బందీ లేదని, అబ్జర్వేషన్ లో ఉంచారని, భోజనం బాగుందని, మందులు సమయానుకూలంగా అందిస్తున్నారని వివరించారు.తదుపరి ఆరోగ్య కేంద్రం



పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతిరోజూ ఫాగింగ్ చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వైద్యులు, నర్సులు, సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ లను, ఓపీ రిజిస్టర్లను, మందుల నిల్వల రిజిస్టర్ లను పరిశీలించి, రక్త నమూనాలను అధిక సంఖ్యలో సేకరించి, వాటి రిపోర్ట్ లను సకాలంలో అందించాలని సూచించారు. ఓపీ సేవలను మరింతగా పెంచేందుకు కృషి చేయాలన్నారు. యాంటీబయోటిక్స్, పాము కాటు మందులు, తదితర ఔషధ నిల్వలను సరిపడా అందుబాటులో ఉంచాలని, నవజాత శిశువుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా 24 గంటలు రోగులకు వైద్యులు అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు, నర్సులకు సూచించారు. తనిఖీలో కలెక్టర్ వెంట ఆర్డీఓ వెంకన్న, ఎంపిడిఓ విజయ శ్రీ, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఇతర సంబంధిత అధికారులు, వైద్యులు, నర్సులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ క్రీడా సంబురానికి సర్వం సిద్ధం

**-జిల్లా లోని పోలీస్ సిబ్బందికి స్పోర్ట్స్ మీట్ గేమ్స్**

**-ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్**

**-ఈ నెల 21,22,23 తేదీలల్లో నిర్వహణ**

మహబూబాబాద్ ప్రతినిధి జనవరి 17,మేజర్ న్యూస్ (సూర్య ):మహబూబాబాద్ జిల్లా పోలీస్ క్రీడా సంబురానికి సర్వం సిద్ధమైంది. మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో జిల్లా పోలీస్ కార్యాలయం పరిసరాల్లో పోలీస్ పరేడ్ మైదానం లో పోలీస్ స్పోర్ట్స్ మీట్ అండ్ గేమ్స్ కు శ్రీకారం చుట్టారు. నూతనంగా ఏర్పాటు చేసిన క్రీడా మైదానం ను జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయని, పోలీసుల విధి నిర్వహణలో క్రీడలు దోహదపడుతాయని అన్నారు. శాంతిభద్రతల పరి రక్షణలో నిత్యం విధుల్లో ఉండే సిబ్బందికి క్రీడలు నూతనోత్స హాన్ని ఇస్తాయన్నారు. క్రీడలతో శారీరక ధ్రుడత్వానికి, ఆరోగ్యానికి దోహదం చేస్తాయని ఆయన అన్నారు. జిల్లా పోలీస్ శాఖ క్రీడోత్స వాల (పోలీస్ డ్యూటీ మీట్) నిర్వాహణకు ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. క్రీడోత్సవాల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్రికెట్ పిచ్..కబడ్డీ, వాలీబాల్, టెన్నికాయిట్ కోర్టు, పరుగుపందెంల నిర్వాహణకు ప్రత్యేకంగా ట్రాక్,హైజెంప్, లాంగ్ జంప్, షాట్ ఫూట్, జావెలిన్ త్రో వంటి అనేక క్రీడాంశాల నిర్వాహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. జిల్లా లోని పోలీస్ అధికారులకు, సిబ్బంది కి ఈనెల 21,22,23 తేదీలలో మూడు రోజులపాటు మహబూబా బాద్ పోలీస్ క్రీడామైదానం లో ఘనంగా జరగనున్న క్రీడోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారని తెలిపారు.క్రీడోత్సవాల ను తిలకిం చేందుకు



ప్రజలందరికీ అవకాశం కల్పించే దిశగా ఏర్పాట్లు చేస్తున్నా మని తెలిపారు. హ్యాట్సాఫ్ ఎస్పీ సార్. మకుటం లేని మహారాజు మానుకోట ఎస్పీ. పోలీస్ శాఖ చరిత్రలో లిఖించదగిన సువర్ణాక్షరం సుధీర్ రాం నాథ్ కేకన్. పేరుకు తగినట్లు గానే అక్రమార్కులను తూలనాడే సుదర్శణ (సుధీర్)చక్రం లా, అనతి కాలం లోనే ప్రజల అభిమానాన్ని చూరగొని న్యాయ ధర్మ పరిరక్షకుడు రాముని (రాంనాథ్) వలె, నేరస్థుల గుండెల్లో దడ పుట్టిస్తూ వరుస దాడులతో కేక(న్) పెట్టిస్తూ జిల్లా ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకు న్నారు. రాళ్లతో,గుంట లతో నిండి ఉన్న ప్రదే శాన్ని మైదానంగా తీర్చిదిద్దారు. అంచనాలకు కూడా అందని తరహాలో గొప్ప క్రీడా మైదానాన్ని సృష్టించి పోలీస్ శాఖ క్రీడోత్సవాలు నిర్వహించడం ద్వారా జిల్లా పోలీస్ యంత్రాం గంలోను నూతన ఉత్తేజాన్ని, ఉత్సాహాన్ని నింపనుండడంతో పోలీస్ సిబ్బంది తోపాటు ,ప్రజ లుకూడా హ్యాట్సాఫ్ సార్అంటూ ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.







# సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**

కాజీపేట, జనవరి 17, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అందించనున్న ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల కోసం నిర్వహిస్తున్న సర్వేలో భాగంగా అర్హులైన లబ్ధిదారుల వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ వడ్డేపల్లి పరిధిలోని టీఎన్జీవోస్ కాలనీలో ప్రభుత్వ పథకాల కోసం నిర్వహిస్తున్న సర్వే ను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే అధికారులు ఇండ్ల వద్ద సేకరిస్తున్న వివరాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ అర్హులైన వారి అన్ని వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా సర్వే అధికారులు నమోదు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాల కోసం నిర్వహిస్తున్న సర్వేను గడువులోగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజేందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ఐనవోలు మల్లిఖార్జున స్వామి ఆలయ హుండీ లెక్కింపు



ఐనవోలు,17జనవరి(మేజర్ న్యూస్ సూర్య): శ్రీ మల్లికార్జున స్వామి వారి హుండీ లెక్కింపును శుక్రవారం చేపట్టినట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపారు.హుండీ ఆదాయం 16 అక్టోబర్ 2024 నుండి 16 జనవరి 2025 వరకు 91 రోజులకు గాను రూ. 31,59,335/- వచ్చిందని, వివిధ అర్జీత సేవల టిక్కెట్ల ద్వారా రూ.1,48,67,173/- ఆదాయం సమకూరిందన్నారు. మొత్తం రూ. 1,80,26,508/- ఆదాయం రాగా గత సంవత్సరం 1,64,85,603/- (టిక్కెట్స్,హుండీ ద్వారా) ఈ సంవత్సరం సుమారు 15,40,895/- పెరిగినట్లు తెలిపారు.హుండీలో వచ్చిన మిశ్రమ వెండి,బంగారం సీల్ చేసి తిరిగి హుండీలో భద్రపరచడం జరిగిందన్నారు.ఈ హుండీ లెక్కింపు దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ డివిజన్ పరిశీలకులు డి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఇందులో ఐనవోలు పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్స్ పి రమేష్, రాజుకుమార్,ఐనవోలు మండల ఆర్ఐ ఆర్.రాణి,అర్చక సిబ్బంది,ఒగ్గు పూజారులు,శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సేవాసమితి,మహబూబాబాద్ సభ్యులు పాల్గొన్నారు.

# క్రీడా ప్రదర్శన స్ఫూర్తిగా నిలవాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

వరంగల్ సూర్య ప్రతినిధి, జనవరి 17, మేజర్ న్యూస్ సూర్య: విధి నిర్వహణలో ఎన్ని ఒత్తిళ్ళు ఉన్న క్రీడల్లో రాణిస్తున్న పోలీసులు ఇతర క్రీడాకారులకు పోలీస్ క్రీడాకారులు క్రీడా ప్రదర్శన స్ఫూర్తిగా నిలవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ మూడవ స్పోర్ట్ అండ్ గేమ్స్ మీట్ 2025ను వరంగల్ పోలీస్ కమిషనర్ శుక్రవారం ప్రారంభించారు. నేటి నుండి మూడు రోజుల పాటు హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరుగుతున్న పోలీస్ క్రీడల్లో తొలి రోజు ప్రారంభోత్సవ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ క్రీడాకారులు నిర్వహించిన మార్చ్ఫాస్ట్ను నిర్వహించగా, క్రీడలు నిర్వహిస్తున్న మైదానంలో పోలీస్ కమిషనర్ క్రీడా జెండాను ఎగురవేయడంతో పాటు, అకాశంలోకి పావురాలను, బెలూన్లను ఎగురవేయగా పోలీస్ క్రీడాకారులు తీసుకవచ్చిన క్రీడా జ్యోతిని పోలీస్ కమిషనర్కు అందజేశారు. క్రీడల ప్రారంభోత్సవం సందర్భంగా పురుషుల, మహిళలకు ఎర్పాటు చేసిన ఎనిమిది వందల మీటర్ల పరుగు పోటీలతో , వాలీబాల్ క్రీడలను వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రారంభించారు.అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ముందుగా ఈ క్రీడల్లో ఉత్సహంగా పాల్గొన్న క్రీడాకారులతో పాటు, క్రీడల నిర్వహణాధికారులను పోలీస్ కమిషనర్ అభినందనలు తెలుపుతూ మూడు రోజుల పాటు నిర్వహించే క్రీడల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్కు సంబంధించిన మూడు జోన్లతో పాటు మొత్తం ఆరు జట్లు 12 క్రీడాంశాల్లో పోలీస్ క్రీడాకారులు పోటీ పడుతారని తెలిపారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు త్వరలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గోనాల్సి ఉంటుందని, క్రీడల్లో గెలుపు ఓటములు ముఖ్యం కాదని, మీరు క్రీడల్లో ప్రతిభ కనబరచడం ముఖ్యమన్నారు. క్రీడల ద్వారా మీ శారీరక దారుద్యం పెరగడంతో పాటు, పని ఒత్తిళ్ళను అధిగమించి ఆరోగ్యంగా ఉంటారని పోలీస్ కమిషనర్ తెలిపారు. కార్యక్రమములో డిసిపిలు రవీందర్,రాజమహేంద్రనాయక్, అదనపు డిసిపిలు రవి, సురేష్కుమార్, జనగామ ఏఎస్పి పండరీ చేతన్ నితిన్తో పాటు ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు,ఆర్.ఐలు, ఆర్.ఎస్.ఐలు, ఎస్.ఐలతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది క్రీడల్లో ఉత్సహంగా పాల్గొన్నారు.







# నిఘా నీడలో పరకాల

### నిఘా పటిష్టం ... భద్రతా కట్టుదిట్టం

### పరకాలలో చురుగ్గా పనిచేస్తున్న నిఘానేత్రాలు

### సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు సహకరించాలి

### నేర నియంత్రణ అరికట్టడమే పోలీస్ వారి ఏకైక లక్ష్యం

### పరకాల సీఐ క్రాంతి కుమార్





పరకాల ,జనవరి 17, మేజర్ న్యూస్ సూర్య: ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని పరకాలలో నేర నియంత్రణను అరికట్టడమే పోలీసు వారి ఏకైక లక్ష్యమని పరకాల సిఐ క్రాంతి కుమార్ అన్నారు. పరకాల పట్టణ కేంద్రంలో గత రెండు సంవత్సరాలుగా నిఘా నేత్రాలు నిద్రపోయాయి. కెమెరాలు పనిచేయడం లేదు అని తెలుసుకున్న పరకాల సీఐ క్రాంతి కుమార్ ప్రత్యేక చొరవ తీసుకొని పరకాల పట్టణ కేంద్రంలో 52 నిఘా నేత్రాలను చురుగ్గా పనిచేసే విధంగా ఏర్పాటు చేయడం జరిగింది. పరకాల పట్టణ కేంద్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు నేరాలు దొంగతనాలు జరగకుండా ఉండాలంటే కాలనీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు కాలనీవాసులు సహకరించాలని అప్పుడే నేరాలను అరికట్టవచ్చని సీఐ క్రాంతి కుమార్ తెలిపారు. ముఖ్యంగా పరకాల పట్టణ కేంద్రంలో జులాయి గా గాలికి తిరిగే యువత చెడు వ్యసనాలకు అలవాటై నేరాలకు పాల్పడితే సీసీ కెమెరాల ఆధారంతో వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. పరకాల పట్టణ కేంద్రంలో మరియు కాలనీలలో ప్రధాన రహదారులలో ఇంకా 48 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు సన్నద్ధం చేయడం జరుగుతుందని పరకాల పట్టణ కేంద్రంలో ప్రధాన రహదారులకు మొత్తం 100 సిసి కెమెరాలు పనిచేసేలా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని వారు అన్నారు. పరకాల లో నేరాలు దొంగతనాలు చేయాలంటే నేరస్తులకు ఒంటిలో వణుకు పుట్టాలని వామ్మో సీసీ కెమెరాలు అడుగడుగునా ఉన్నాయని నేరస్తులు నేరాలు చేయకుండా మానుకుంటారని అన్నారు. శుక్రవారం సిఐ క్రాంతి కుమార్ ఎస్సై శివకృష్ణ మరియు పోలీస్ సిబ్బంది దేవేందర్ తో కలిసి సీసీ కెమెరాల పని తీరును పరిశీలించారు.

### సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామాల ప్రజలు సహకరించాలి. సిఐ క్రాంతి కుమార్

పరకాల పోలీస్ స్టేషన్ పరిధి నడి కూడ మరియు పరకాల మండలాల లోని గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రజలు సహకరించాలని గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వలన చాలా ఉపయోగాలు ఉంటాయని దొంగతనాలు మరియు నేరాలు జరగకుండా ఎక్కువ అవకాశాలు ఉంటాయని ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసేందుకు గ్రామ పెద్దలు ప్రత్యేక సహాయ సహకారాలు అందిస్తేనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం సాధ్యమవుతుందని తెలియజేశారు . పరకాల పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి నేర నియంత్రణ జరగకుండా ప్రత్యేక నిఘా నేత్రాలను ఏర్పాటు చేయడం జరుగుచున్నదని తెలిపారు.







# ఫీల్ వేరిఫికేషన్ పకడ్బందీగా చేపట్టాలి





### జనవరి 26నుంచి సంక్షేమ పథకాలు అమలు

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

### ఫీల్ సర్వే పై సమీక్ష సమావేశం


మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 17, మేజర్ న్యూస్(సూర్య ): రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు సంబంధించిన సర్వే జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐ.డి.ఓ.సి లోని ప్రధాన సమావేశ మందిరంలో స్థానిక సంస్థలు, రెవెన్యూ అదనపు కలెక్టర్ లు లెనిన్ వత్సల్ టొప్పో, కె. వీరబ్రహ్మాచారి జిల్లా అధికారులతో కలిసి జిల్లాలో నాలుగు పథకాలపై జరుగుతున్న ఫీల్ సర్వే పై సమీక్ష సమావేశం నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26నుంచి నాలుగు స్కీంలు అమలు చేయనున్న దృష్ట్యా నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం..పథకాలకు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలన, గ్రామసభల నిర్వహణ,అర్హుల జాబితా ఆమోదం లాంటి పనులు షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలన్నారు. ఈనెల 16 నుంచి 20 వరకు గ్రామాల్లో నంబరు వారీగా సర్వే చేసి వ్యవసాయానికి యోగ్యం కాని భూములను గుర్తించాలని అన్నారు. సర్వే నిర్వహణలో ఇబ్బందులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అందుకు సంబంధించిన సందేహాలను నివృత్తి చేసి సర్వే నిర్వహణలో అలసత్వం చేయరాదన్నారు.భూమిలేని వ్యవసాయ కూలీలు గుర్తించి, రేషన్ కార్డులు మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో పారదర్శకంగా పాటించాలని సూ చించారు. ప్రత్యేక అధికారులు సర్వే కు సంబంధించిన రిపోర్ట్ లను క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఆర్.డి.ఓ కృష్ణవేణి, జడ్పీ సీఈవో పురుషోత్తం, డి.ఆర్.డి.ఏ మధుసూదన రాజు, డి.సి.ఓ వెంకటేశ్వర్లు, డి.పి.ఓ హరిప్రసాద్, డి.ఏ.ఓ వసంత, ఏ.డి.సర్వే ల్యాండ్ అధికారి నరసింహస్వామి, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్,డి.ఎస్.ఓ ప్రేమ కుమార్, డి.ఎం. కృష్ణవేణి, మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్ లు,ఎం.పి.డి.ఓ.లు, ఎం.పి.ఓ.లు, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయి సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

### ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి

పాలకుర్తి, జనవరి 17, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ప్రధాన పథకాలు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న ఫీల్ వెరిఫికేషన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి అన్నారు.శుక్రవారం పాలకుర్తి మండలంలోని పాలకుర్తి గ్రామపంచాయతీ కార్యాలయంతో పాటు పాలకుర్తి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని, కొడకండ్ల మండలంలోని లక్ష్మక్కపేట గ్రామాన్ని సందర్శించి సర్వే బృందాల పనితీరును తనిఖీ చేశారు. సర్వే కోసం నియమించిన బృందంలోని సిబ్బంది అందరు వచ్చారా, లేదా అని ఆరా తీశారు. సర్వే కోసం నియమించిన బృంద అధికారులతో మాట్లాడుతూ సర్వేలో తప్పులు లేకుండా భాధ్యతతో పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి లబ్ధిదారుని వివరాలను జాగ్రత్తగా పరిశీలించి, అవసరమైన డేటాను సక్రమంగా నమోదు చేయాలని, ఫీల్ వెరిఫికేషన్ ప్రక్రియలో సరైన డేటాను సేకరించాలన్నారు. ఎటువంటి తప్పిదాలు జరగకుండా ఖచ్చితత్వంతో ఈ ప్రక్రియను నిర్వహించాలని స్పష్టం చేశారు. కుటుంబం సభ్యుల వివరాలు, పథకాలకు అర్హత వంటి అంశాలను సర్వే బృందాలతో కలిసి పరిశీలించారు. సర్వే ప్రక్రియలో ప్రజలతో నేరుగా మమేకమవడం ద్వారా తగిన సమాచారం అందుతుందని, ప్రజలకు ప్రభుత్వ పథకాలు చేరేలా చూడటమే మీ కర్తవ్యం అని బృందాలకు సూచించారు. రైతు భరోసా పథకం ద్వారా పేద రైతులకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ పథకం ద్వారా లక్షలాది మంది రైతులకు లబ్ధి చేకూర్చే ప్రయత్నంలో భాగంగా, అర్హులైన రైతులను గుర్తించేందుకు సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేపట్టాయన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో నిరుపేదలకు ఇల్లు అందజేసే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు సంక్షేమాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.సర్వే బృందాల పనితీరును సమీక్షించి, జాప్యం లేకుండా త్వరితగతిన సర్వే ప్రక్రియను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. సర్వే పూర్తిగా పారదర్శకంగా ఉండాలన్నారు. ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా చూడాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వసంత, జిల్లా పౌరసరఫరాల అధికారి సరస్వతి, తహసీల్దార్ శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.







## ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైనవారందరికీ అందాలి

### అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్



బచ్చన్నపేట, జనవరి 17 ,మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. శుక్రవారం బచ్చన్న పేట మండల కేంద్రంలో పర్యటించి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల సమాచారం సేకరణ, ఆన్ లైన్ విధానం పర్యవేక్షించారు.రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాల అమలుకు లబ్ధిదారుల ఎంపికపై అధికారులతో కలిసి పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాల ఫలాలు అర్హులందరికీ అందేలా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఇల్లు లేని నిరుపేద లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పథకం క్రింద ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, రేషన్ కార్డుల జారీలో నిబంధనలు పాటిస్తూ అర్హులైన అభ్యర్థుల వివరాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్వేతార్క లో ఘనంగా సంకష్టహర చతుర్థి వేడుకలు



వరంగల్ లీగల్: జనవరి 17: మేజర్ న్యూస్ (సూర్య) సంకష్టహర చతుర్థి సందర్భంగా కాజీపేట లోని స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి ఆలయంలో స్వామివారికి శుక్రవారం ఘనంగా అభిషేకాలు, పూజలు నిర్వహించారు ఉదయం స్వామివారికి పాలాభిషేకం నిర్వహించిన అనంతరం నిత్య సహస్రమోదక రుద్ర హవనాన్ని నిర్వహించారు. సాయంత్రం నిర్వహించిన పూజల్లో దూర్వ హవనాన్ని నిర్వహించగా, స్వామివారికి విశేషంగా కనకాభిషేకాన్ని, పసుపు కుంకుమలతో అభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్వేతార్క మూల గణపతి స్వామివారి ఉత్సవ మూర్తులను స్థానికంగా ఊరేగింపు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి సేవలో తరించారు. పూజ కార్యక్రమాల్లో ఆలయ పురోహితులు సాయి కృష్ణ శర్మ రాధాకృష్ణ శర్మ, వ్యవస్థాపక చైర్మన్ వెంకటేశ్వర శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై సత్వరమే స్పందించాలి

**బాధితులకు అండగా నిలవాలి**

**పేదల ఆర్థిక అభివృద్ధికి బ్యాంకర్లు సహకరించాలి**

**జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్**



**జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ ను పూల మొక్క అందించి సాదరంగా స్వాగతించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కమిషనర్ అశ్వినీ తానాజీ వాఖాడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి**

వరంగల్, జనవరి 17, మేజర్ న్యూస్ సూర్య: ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో పోలీసు శాఖ సత్వరమే స్పందించి, బాధితులకు అండగా నిలవాలనిజాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ ఎస్సీ కమిషన్ సంచాలకులు సునీల్ కుమార్ బాబు, రీసర్చ్ అధికారి డి. వరప్రసాద్, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిసిపి రవీందర్, డిఆర్ ఓ విజయలక్ష్మి లతో కలిసి జాతీయ కమిషన్ సభ్యులు రామచందర్ జిల్లాలో ఎస్సీల సంక్షేమం, తీసుకుంటున్న చర్యలు తదితర అంశాలపై అన్ని శాఖల అధికారులతో శాఖల వారీగా సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా విద్య, వైద్యం, రుణాలు, సంక్షేమ, అభివృద్ధి, రంగంలో ఎస్సీ వర్గాల ప్రజలకు అందిస్తున్న సంక్షేమం, సదుపాయాలను గురించి జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖడే వివరించారు.అనంతరం జిల్లా అధికారులు శాఖల వారీగా అమలు చేసిన ప్రగతి నివేదికలను వివరించారు. రెవెన్యూ శాఖ, విద్యా శాఖ, వ్యవసాయ, పంచాయతీరాజ్ శాఖ పరిశ్రమలు, ఎస్సీ సంక్షేమ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, సిరికల్చర్, జిడబ్ల్యూఎంసి, ఎస్.సి కార్పొరేషన్, దళిత బంధు, తదితర శాఖలు ఎస్సిలకు సంక్షేమం అమలు, పోలీసు శాఖ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల వివరాల ప్రగతిని అధికారులు వివరించారు.ఈ సందర్భంగా జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు రామచందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క అధికారి క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవ చేయాలని, విధి నిర్వహణలో క్రమశిక్షణ చాలా కీలకమని అన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులలో సకాలంలో పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల ఆకస్మిక సందర్శన సక్రమంగా అమలయ్యేలా చేస్తున్న నిరంతర పర్యవేక్షణ, హాస్టల్ లలో చలికాలంలో ఏర్పాటు చేసిన వేడినీటి గిజర్, ఫిర్యాదుల పెట్టె ల పై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ను అభినందించారు.ప్రతి శాఖల వారీగా పథకాల అమలు కట్టుదిట్టంగా నిర్వహించాలని అర్హులను మాత్రమే ఎంపిక చేసి వారికి లబ్ధి చేకూరేలా చూడాలని, ప్రభుత్వ నియామకాలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ను ఖచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు.నిరుపేదల ఆర్థిక అభివృద్ధి కోసం బ్యాంకర్లు చేయూత అందించేందుకు రుణాలందించాలని పేర్కొన్నారు. వారికి ఇబ్బందులు కలిగించొద్దని, పేదలకు సేవ చేస్తే భగవంతునికి చేసినట్లేనని ఆ సంకల్పంతో అధికారులు పనిచేయాలని సూచించారు. అసైన్డ్ భూములకు చట్టబద్ధత కల్పించి పాస్ పుస్తకాలు అందించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. లైంగిక దాడులు, హత్యకు గురైన బాధిత కుటుంబాలకు సత్వరమే న్యాయం జరగడంతో పాటు వారికి పరిహారం అందించాలని ఆదేశించారు. ఈ విషయంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఎస్సీల ఆర్థిక అభ్యున్నతికి నిరంతరం పాటుపడాలని పేర్కొన్నారు. వారికి ఎక్కడ అన్యాయం జరిగినా వెంటనే స్పందించాలని సూచించారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ భూ పెండింగ్ దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరి స్తున్నామని తెలిపారు. అసైన్డ్ భూములకు చట్టపద్ధత కల్పించి పాస్ బుక్కులు అందించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. డిసిపి రవీందర్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై ఫిర్యాదులు అందిన వెంటనే చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. చార్జిషీట్ ఫైల్ చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తున్నామని పేర్కొన్నారు. అంతకుముందు జిల్లాకు వచ్చిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,జిడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్వినీ తానాజీ వాఖాడే,అదనపు కలెక్టర్ సంధ్యారాణి సాదరంగా స్వాగతించారు.అనంతరం ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ ఎస్సీ వర్గాల ప్రజల నుండి వినతులు స్వీకరించారు. సమావేశంలో అన్నీ శాఖల జిల్లా అధికారులు, ఏసీపీ లు, లీడ్ బ్యాంక్ మేనేజర్, ఆర్డీవోలు తదితరులు పాల్గొన్నారు.





# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ అర్బన్, జనవరి 17 ,మేజర్ న్యూస్ సూర్య: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జనగామ మున్సిపాలిటీ పరిధిలోని కుర్మవాడ, బాలాజీ నగర్ లలో, జరుగుతోన్న సర్వే తీరును, వ్యవసాయ యోగ్యం కాని భూములను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి సిబ్బంది నిర్వహిస్తోన్న సర్వే సరళిని పరిశీలిస్తూ, సంబంధిత వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇంటి సభ్యులతో మాట్లాడారు. ఇంట్లో ఎంత మంది ఉంటారు, ఏం వృత్తి చేస్తారు, ఇల్లు ఎవరి పేరు మీద ఉంది?, ఏమైనా పొలాలు ఉన్నాయా అని వివరాలను సేకరించారు. అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తోన్న సర్వే ప్రక్రియలో ఎలాంటి తప్పులు దొర్లకుండా నిర్లక్ష్యానికి తావివ్వకుండా కుటుంబాల సమగ్ర వివరాలను సేకరించి, ఫార్మ్ లో క్రమ పద్ధతిలో నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు.పంట పెట్టుబడి సాయం కింద అందించే రైతు భరోసాకు సంబంధించి సాగుకు యోగ్యమైన భూములను మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలని, నాలా కన్వర్షన్, గుట్టలు, రాళ్ళు, రప్పలతో సేద్యానికి అనుకూలంగా లేని భూములను నిశితంగా గుర్తించాలని, ఎక్కడా కూడా అవకతవకలకు పాల్పడొద్దని సంబంధిత అధికారులను ఆదేశించారు. పర్యవేక్షణలో కలెక్టర్ వెంట ఆర్డీఓ వెంకన్న, ఆయా మండలాల ప్రత్యేక అధికారులు స్వరూప, మాధవీ లత, ఎంపిడిఓలు విజయ శ్రీ, శంకర్ నాయక్, తహసీల్దార్ లు వెంకటేశ్వర్లు, సరస్వతి, ఆర్ఐలు, ఏఈఓలు,ఎంపీఓలు, ఎంఏఓలు, పోలీసు అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.







# అర్హులైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి



### డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేలో మాటూరి సతీష్

రేగొండ,జనవరి 17,మేజర్ న్యూస్(సూర్య):అర్హులైన ఇల్లు లేని నిరుపేదలకే ఇందిరమ్మ ఇళ్ళు కేటాయించాలని డివైఎఫ్ఐ జిల్లా నాయకులు మాటూరి సతీష్ అన్నారు.మండలంలోని కోడవటంచ గ్రామంలో డివైఎఫ్ఐ మండల కన్వీనర్ బోగిరి నితిన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేకు శుక్రవారం ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందజేయాలని, చాలామంది నిరుపేదలకు ఇండ్లు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూములు ఇస్తామని మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆ విధమైన మోసపూరిత విధానాలకు దూరంగా ఉండాలని సూచించారు.ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వే క్షేత్రస్థాయిలో పారదర్శకంగా ఉండే విధంగా నాయకులు చూడాలన్నారు.నూతన రేషన్ కార్డుల విషయంలోనూ దళారులకు చోటివ్వరాదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు నిరుపేదలకు చేరే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని లేని పక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పేదల తరుపున పోరాడుతామని హెచ్చరించారు.కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల నాయకులు పెండెల రాజు, రాజకుమార్, అఖిల్, పాణి, శివ, రమేష్ లు పాల్గొన్నారు.

## రైతులు ఆయిల్ పామ్ పంటల సాగుకు ముందుకురావాలి

### జిల్లా ఉద్యాన అధికారి సంగీత లక్ష్మి




వర్దన్నపేట,17జనవరి(మేజర్ న్యూస్ సూర్య): రైతులు ఆయిల్ పామ్ పంటలు సాగుచేసుకోవడానికి ముందుకు రావాలని,ఉద్యాన శాఖ ద్వారా 90 శాతం వరకు సబ్సిడీ లభిస్తుందని తద్వారా రైతులు ఆర్థికంగా బలపడవచ్చని జిల్లా ఉద్యాన అధికారి సంగీత లక్ష్మి సూచించారు.శుక్రవారం వర్దన్నపేట మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో ఉద్యాన శాఖ వరంగల్ జిల్లా,రాంచరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో వంగాల గోపాల్ రెడ్డి ఆయిల్ పామ్ క్షేత్రంలో పరాగ సంపర్కానికి సంబంధించిన వీవిల్స్ విడుదల కార్యక్రమం చేపట్టారు.ఈ సమావేశంలో భాగంగా జిల్లా ఉద్యాన అధికారి సంగీత లక్ష్మి,రాంచరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ సతీష్ నారాయణ్,ఉద్యాన టెక్నికల్ అధికారి రాకేష్, ఆయిల్ పామ్ క్షేత్ర అధికారులు పాల్గొన్నారు. అనంతరం జనరల్ మేనేజర్ సతీష్ నారాయణన్ మాట్లాడుతూ కొత్తగా నాటుకునే రైతులు ఎటువంటి అనుమానాలు లేకుండా ఆయిల్ పామ్ వేసుకోవడానికి మంచి అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

## గుడుంబా తరలిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు

వాజేడు జనవరి 17 మేజర్ న్యూస్ సూర్య ;ములుగు జిల్లా వాజేడు మండలంలోని వాజేడు ఎస్సై రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఎడ్జెర్లపల్లి గ్రామం శివారులో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో పోలీసులను చూసి పారిపో తున్న వ్యక్తిని వెంబడించి పట్టుకున్నారు. ఆ వ్యక్తి ఏడి చర్లపల్లి గ్రామానికి చెందిన గౌరారపు శ్రీను తండ్రి బచ్చయ్య 55 సం. అతని వద్ద సుమారు 3200 విలువ చేసే ప్రభుత్వ నిషేధిత గుడుంబా ను గుర్తించారు. అనంతరం పంచుల సమక్షంలో పంచనామ నిర్వహించి నిషేధిత గుడుంబా నుంచి స్వాధీన పరుచుకొని అతనిపై కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.




## మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు

### టేకుమట్ల ఎస్ఐ దాసరి సుధాకర్

టేకుమట్ల జనవరి 17 మేజర్ న్యూస్ సూర్య : వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టం పరిధిలో కఠిన చర్యలు తప్పవని టేకుమట్ల ఎస్ఐ దాసరి సుధాకర్ శుక్రవారం హెచ్చరించారు. ఈ సందర్భంగా టేకుమట్ల రాఘవరెడ్డి పేట ప్రధాన రహదారిపై వాహనాల ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు ఎస్ ఐ దాసరి సుధాకర్ తెలిపారు, తనిఖీలలో భాగంగా పలు వాహనదారులకు బ్రీత్ అనలైజర్ తో పరీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ద్విచక్ర, త్రీ చక్ర, టాటా మ్యాజిక్, జీప్లు, కారు లు నడిపే వాహనదారులు సంబంధిత వాహన పత్రాలు కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, సరైన పత్రాలు లేని వాహనదారులకు జరిమానాలు విధించడం జరుగుతుందని, మద్యపానం సేవించి వాహనం నడిపితే అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయని, మద్యం సేవించి వాహనం నడిపితే జైలుకే అని ఎస్ఐ దాసరి సుధాకర్ హెచ్చరించారు. ఈ తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య టి ఎస్ ఎస్ పి సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

### లింగ నిర్ధారణ వీర్యంతో కృత్రిమ గర్భధారణతో ఆడదూడలే జన్మిస్తాయి

### పంతిని పశువైద్య అధికారి డాక్టర్ బేతి వినయ్



ఐనవోలు,17జనవరి(మేజర్ న్యూస్ సూర్య): ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని వర్దన్నపేట మండలంలోని పెరుమాండ్లగూడెం గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ,పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పంతిని పశువైద్య అధికారి డాక్టర్ బేతి వినయ్ హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడారు.లింగనిర్ధారణ వీర్యముతో కృత్రిమ గర్భధారణ చేయించినట్లయితే ఆడ దూడలు మాత్రమే పుడుతాయని తెలిపారు.దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ శిబిరానికి వచ్చిన పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.శిబిరంలో 56 పశువులు రాగా 26 ఎదకు రాని 22 దూడలకు నట్టల నివారణ మందులు 2 గేదెలకు కృత్రిమ గర్భధారణ 9 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపినట్లు తెలిపారు.గాలికుంటు వ్యాది నివారణ టీకాలు పశువులకు వేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో విఏ వినయ్,గోపాలమిత్ర సూపర్వైజర్ ఎంపటి రాజేశ్వర్ రావు,గోపాల మిత్రులు గూబ బిక్షపతి,మల్లెపాక సంపత్, సూదగోని గోపాల్,మైదం రజిత,పశువైద్య సిబ్బంది రవి,ప్రభాకర్,గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ఎం అనారోగ్యంతో మృతి



తాడ్వాయి జనవరి 17మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని నర్సాపూర్ ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం కొర్నిబెల్లి లక్ష్మీనారాయణ అనారోగ్యంతో మృతి చెందడంతో స్థానిక మండల విద్యాశాఖ అధికారితో పాటు స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ లు అంత్యక్రియల నిమిత్తం 30000 నగదును మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ లక్ష్మీనారాయణ సేవలు మరువలేనివని విద్యాభివృద్ధికి అనేక కార్యక్రమాలు సేవలు అందించారని ఆయన ఆకస్మిక మరణం తీరని లోటని పలువురు సంతాపం వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారి రేగ కేశవరావు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సుధాకర్, ఉపాధ్యాయులు యాపా హనుమంతు,అర్రం బుచ్చయ్య ,రేగా నరేంద్ర కుమార్, కిరణ్ కుమార్, పి ఆర్ టి యు మండల కమిటీ అధ్యక్షుడు నారాయణరావు, మండల విద్యా వనరుల కేంద్రం ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ నీలం బాబు, కంప్యూటర్ ఆపరేటర్ కోగిల సారయ్య ఉపాధ్యాయులు,వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు తదితరులు పాల్గొని సంతాపం ప్రకటించారు.

## విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి



తరిగొప్పుల జనవరి 17 మేజర్ న్యూస్ (సూర్య) : విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి చెందిన సంఘటన శుక్రవారం రోజున తరిగొప్పుల మండల చోటుచేసుకుంది బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం తరిగొప్పుల మండల కేంద్రంలోని పెద్ద చెరువు సమీపంలో చెన్నూరు సుధాకర్ అనే వ్యక్తి కి శుక్రవారం రోజున నాటు వేసే సమయంలో గొర్రు కొట్టేందుకు మండల కేంద్రానికి చెందిన పోచమ్మల బుచ్చయ్య అనే రైతు తన కాడెద్దులతోనే కూలికి వెళ్ళాడు ఒక మడిలో గొర్రు కొట్టి వేరే, మడికి వెళ్తున్న క్రమంలో గట్టుమీద ఉన్న విద్యుత్ తీగలను గమనించకపోవడం తో గొర్రుకు విద్యుత్ తీగలు తట్టి తెగి మడిలోకి అలాగే దిగడంతో ఒక్కసారిగా విద్యుత్ తీగలు తగిలి షార్ట్ సర్క్యూట్ కావడంతో ఓ ఎద్దు అక్కడికక్కడే మృతిచెందగా బుచ్చయ్యకు స్వల్పంగా షాక్ తగలడంతో మండల కేంద్రంలోని ఒక ప్రైవేటు హాస్పిటల్లో ప్రథమ చికిత్స అందించారు ప్రస్తుతం అతని ఆరోగ్యం నిలకడగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు.

## స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో

# కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యం

స్టేషన్ ఘన్ పూర్, జనవరి 17, మేజర్ న్యూస్ సూర్య: జనవరి 26నుండి నాలుగు సంక్షేమ పథకాలు అమలులోకి రానున్నాయని, సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు అందేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు భాగస్వాములు కావాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు.శుక్రవారం రఘునాథపల్లి మండలం నిడిగొండ సత్య సాయి గార్డెన్స్ లో నిర్వహించిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి , ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని ప్రతీ ఎకరానికి దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా రెండు పంటలకు సాగు నీరు అందించడానికి అహర్నిశలు కృషి చేస్తున్నానని తెలిపారు. గత 10ఏళ్లుగా సాగు నీటి కాలువలను పట్టించుకోలేదని దింతో పూడిక నిండి, చెట్లు పెరిగి నిరూపయోగంగా మారాయని పేర్కొన్నారు. కాలువలు మారమ్మత్తు చేయడానికి 6నెలలుగా వెంట పడుతున్నా ఇంకా కొలిక్కి రాలేదని వెల్లడించారు. ధర్మసాగర్ సౌత్ కెనాల్ ద్వారా, ఆర్ఎస్ ఘనపూర్ – నవాబ్ పేట ప్రధాన కాలువ ద్వారా, అశ్వరావుపల్లి కుడి కాలువ ద్వారా, మల్లన్న గండి కుడి కాలువ ద్వారా, పంపు హౌస్ లు, యూటిలు, ఓటిల ద్వారా అన్ని కాలువలకు నీరు అందించేందుకు నిరంతరంపాటు పడుతున్నానని వివరించారు. కాలువల ద్వారా చివరి ఎకరం వరకు నీరు అందాలంటే ఎక్కడి వారు అక్కడ కాలువలలో పూడిక ఉందా, జంగిల్ క్లియరెన్స్ ఉందా, పంపు హౌస్ లు సక్రమంగా పని చేస్తున్నాయా లేదా అని పర్యవేక్షించాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. కాలువలలో పూడిక తీసి, తూములు బాగుచేసి ఏడాది లోపు ప్రతీ ఎకరానికి గోదావరి జలాలు అందించే బాధ్యత నాదేనని హామీ ఇచ్చారు. ఘనపూర్ రిజర్వాయర్ నుండి నవాబ్ పేట రిజర్వాయర్ ప్రధాన కాలువ లైనింగ్ కొరకు 148కోట్లు మంజూరు అయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభం



**స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ జెండా రెపరెపలాడాలి**

**ప్రజలలో పలుకుబడి ఉన్నవారికి పదవులు వెతుక్కుంటూ వస్తాయి**

**కొత్త, పాత అనే విషయం నాకు అవసరం లేదు**

**సంక్షేమ పథకాల అమలులో అందరూ భాగస్వాములు కావాలి**

**ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే నా దృష్టికి తీసుకురావాలి**

**10ఏళ్ల కేసీఆర్ పాలనలో అవినీతి, అక్రమలు**

**కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ పరువు తీస్తున్నారు**

అవుతాయని తెలిపారు. వేలేరు, ధర్మసాగర్ మండలాలకు 104కోట్లతో మరో ఎత్తిపోతల ప్రాజెక్టును చేపట్టినట్లు తెలిపారు. ఇందులో 3లిఫ్ట్ లు ఉంటాయని 6నుండి 7నెలలో 3లిఫ్ట్ లను పూర్తి చేసి సాగు నీరు అందిస్తానని వెల్లడించారు. నియోజకవర్గంలోని ప్రతీ ఎకరానికి, ప్రతీ గ్రామానికి సాగు నీరు అందించేందుకు కృషి చేస్తున్నానని దానికి మీ అందరి సహకారం కావాలని కోరారు. 2025మార్చి లోపు 220 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులను పూర్తి చేస్తానని దింతో నియోజకవర్గంలో లో ఓల్టేజి సమస్య లేకుండా హై ఓల్టేజితో విద్యుత్ సరఫరా జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే రాయగూడెంలో 33/11కేవి సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తి అయి ప్రారంభోత్సవానికి సిద్దంగా ఉందని, అలాగే మరో మూడు కూర్చపల్లి, కొండాపూర్, సాగరం లలో కొత్త సబ్ స్టేషన్లు మంజూరు అయ్యాయని వీటిని కూడా 6నెలలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకు వస్తానని తెలిపారు. జనవరి 26నుండి మరో నాలుగు సంక్షేమ పథకాలు అమలులోకి రానున్నాయని సంక్షేమ పథకాల అమలులో, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో గ్రామ స్థాయిలో క్రియాశీలకంగా వ్యవహారించాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. వ్యవసాయం చేసే భూములకు రైతు భరోసా ద్వారా ఏడాదకి 12వేల రూపాయలు అలాగే భూమి లేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా ఏడాదికి 12వేల రూపాయలు, ఇంటి స్థలం ఉండి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు, ఇప్పటి వరకు రేషన్ కార్డు లేని పేదలకు కొత్త రేషన్ కార్డులు అందించనున్నట్లు వెల్లడించారు. వీటి అమలుకు గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి నిజమైన లబ్ధిదారులకు ఈ పథకాలు చేరే విధంగా గ్రామ స్థాయిలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు స్టేషన్ ఘనపూర్ ను మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేయించానని, అతి త్వరలో స్టేషన్ ఘనపూర్ గ్రామాన్ని పట్టణంగా అభివృద్ధి చేసే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. 26కోట్లతో ఇంటిగ్రేటెడ్ డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణం. 45కోట్లతో 100పడకల అస్పత్రి నిర్మాణం, 200కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణం, 30కోట్లతో డిగ్రీ కళాశాల ఏర్పాటు వంటి అభివృద్ధి పనులకు ఫిబ్రవరి 2వ వారంలో ముఖ్యమంత్రి




రేవంత్ రెడ్డి గారు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. అప్పుడే ముఖ్యమంత్రి గారితో స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి 50కోట్ల నిధులు మంజూరు చేయిస్తానని పేర్కొన్నారు. గత 10ఏళ్ల కేసీఆర్ పాలనలో అవినీతి, అక్రమాలు రాజ్యమేలయని ఆరోపించారు. కల్వకుంట్ల కుటుంబంలో ఎంత మందిపై కేసులు ఉన్నాయని ప్రశ్నించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కసులో బిడ్డ తీహార్ జైలుకు వెళితే రేపో మాపో కొడుకు ఈ కార్ రేసు కేసులో జైలుకు వెళ్ళానున్నాడని అన్నారు. నేను నీకు ఇస్తా.... నువ్వు నాకు ఇవ్వు అనే విధంగా అవినీతికి పాల్పడిన కేటీఆర్ ఇది క్విడ్ ప్రొకో కిందకు రాదా అని ప్రశ్నించారు. ఈ కేసును కేటీఆర్ లోట్ట పీస్ కేసు అని అంటున్నాడని అయితే ఏ సి బి, ఈడి ఎందుకు విచారణ చేస్తున్నాయని, హైకోర్టు, సుప్రీం కోర్టు బెయిల్ ఇవ్వడానికి ఎందుకు నిరాకరించాయని దుయ్యాబట్టారు. కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ పరువు తీస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక మరో ఎమ్మెల్యే సిగ్గులేకుండా మాట్లాడుతున్నాడు. డిగ్రీ కళశాల, 100పడకల అస్పత్రి నేనే తీసుకువచ్చానని అంటున్నాడని అలా అనడానికి కొంచెమైన సిగ్గు ఉండలని ఆగ్రహం వ్యక్తం చేశారు. మనపై జరుగుతున్న దాడిని ప్రతిగటించాల్సిన అవసరం ఉందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ జెండా రెపరెపలాడాలని పిలుపునిచ్చారు. ప్రజలలో ఉంటూ ప్రజా మద్దతు ఉన్నవారికే అవకాశం లభిస్తుందని స్పష్టం చేశారు. ప్రజలలో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, కాంగ్రెస్ జెండా భుజాన వేసుకున్న వారే నాకు బంధువులు, ఆత్మీయులని పేర్కొన్నారు. ఇందులో ఎవరికీ ఎలాంటి అనుమానాలు అవసరం లేదని, నేను 30ఏళ్లుగా కాంగ్రెస్ లో ఉన్న నాకు టికెట్ ఇవ్వాలి.... నేను రోజు శ్రీహరి సార్ తోనే తిరుగుతా నాకు టికెట్ ఇవ్వాలి అంటే కుదరదని హెచ్చరించారు. ప్రజలలో ఉన్నవారికి పదవులు వెతుకుంటూ వస్తాయని తెలిపారు. నాకు కొత్త, పాత అనే దానితో అవసరం లేదని ప్రజలలో ఉంటూ ప్రజా పలుకుబడి ఉన్నవారికే టికెట్ ఇస్తానని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరడమే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా మార్చాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సభ అధ్యక్షులు కోళ్ల రవి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, స్టేషన్ ఘనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్, మరియు మండల పార్టీ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జిల్లా మరియు మండల యువజన నాయకులు సమన్వయ కమిటీ సభ్యులు మహిళా కాంగ్రెస్ సభ్యులు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రతీ ఒక్కరు బాధ్యతాయుతంగా ట్రాఫిక్ నియమాలు పాటించాలి

తొర్రూరు రూరల్, జనవరి 17, మేజర్ న్యూస్ సూర్య: ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విరెడ్డి అన్నారు. శుక్రవారంరోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని తొర్రూర్ పట్టణంలోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ హాల్ లో రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్, రవాణా శాఖ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు బాధ్యతాయుతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, హెల్మెట్ ధరించాలని తెలిపారు. అనంతరం రవాణా శాఖ అధికారులు రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు





పాటించవలసిన జాగ్రత్తలపై వివరిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పక్కాగా పాటించాలని అధిక దూరం ప్రయాణించినప్పుడు విశ్రాంతి తీసుకోవాలని, శీతాకాలం వర్షాకాలం లలో రోడ్డుపై ప్రయాణించే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై అందరికీ అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు జనవరి 1 నుండి 31, వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం హెల్మెట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామ చంద్రయ్య, తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, డి టి ఓ జైపాల్ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం.సాయి చరణ్, మదర్ వాలంటరీ ఆర్గనైజేషన ప్రతినిధి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోవాలి

ములుగు రూరల్, జనవరి 17 (మేజర్ న్యూస్ సూర్య) సి ఎస్ సి హెల్త్ కేర్ వెల్ నెస్ సర్వీసెస్ సంస్థలో ల్యాబ్ టెక్నీషియన్స్ (ఫ్లెబోటమిస్ట్) ఉద్యోగానికి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ చంద్రకళ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నందు రిజిష్టర్ అయిన కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు చేయుటకు ఎంఎల్ టి, డిఎంఎల్ టి, జియన్ఎం, ఏఎన్ఎం, డిగ్రీ కోర్సు చేసిన వారు ఆర్హులఅన్నారు. ఈనెల 18 వ తేదీన జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముఖాముఖి పరీక్షలు నిర్విం చడం జరుగుతుందని, జిల్లాలోని నిరుద్యగ యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలన్నారు. ఈ పరీక్షలకు హాజరయ్యే వారు తమ ఒర్జినల్ సర్టిఫికెట్స్, బ్యాంక్ పాస్ బుక్, పాన్, ఆధార్, ఫొటోస్ తీసుకొని రావాలని తెలిపారు. ఈ పరీక్ష ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఇతర వివరాల కోసం జిల్లా మేనేజర్, డివిజనల్ మేనేజర్, హెచ్ అర్ ల ఫోన్ నెం. 94408446172, 9949221105, 9652076728 లను సంప్రదించాలని జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ చంద్రకళ తెలిపారు.

# హెల్మెట్ ధరించడం సురక్షితం



**ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి**

**రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం**

**మద్యం సేవించి వాహనాలు నడపరాదు**

**రోడ్డు భద్రత వారోత్సవాల్లో బైక్ ర్యాలీ నిర్వహించిన**

**పోలీసులు వాహనదారులు ఆటో డ్రైవర్లు**

**ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపిఎస్**



ఏటూరు నాగారం. జనవరి 17.మేజర్ న్యూస్ సూర్య : ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం సురక్షితం. రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు హెల్మెట్ ధరించడం ద్వారా తలకు బలమైన గాయాలు కాకుండా తమ నిండు ప్రాణాలను కాపాడుకోగలుగుతారని. హెల్మెట్ ధరించి ప్రయాణం చేయడం ఎంతో శ్రేయస్కరమని రోడ్డు భద్రత తగు జాగ్రత్తలు తీసుకొని ప్రయాణించడం ద్వారా తమ కుటుంబ సభ్యులకు కడుపుకోత మిగిల్చకుండా సురక్షితంగా క్షేమంగా కుటుంబ సభ్యులతో కలిసి జీవనం గడుపుతారని మద్యం సేవించి వాహనాలు నడపకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు యువత ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ఉపయోగాలు నష్టాలు ప్రజలకు వాహన దారులకు యువతకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం ద్వారా ప్రమా దాలు నివారణ చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.రోడ్డు ప్రమాదాల ను నివారించడంలో ప్రతి ఒక్క వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలని ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపిఎస్ అన్నారుమండల కేంద్రంలో గురువారం బస్టాండ్ ఆవరణలో వాహనదారులకు ప్రయాణికులకు జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాల కార్యక్రమంలో భాగంగా ద్విచక్ర వాహనదారులు. ఆటో డ్రైవర్లు ర్యాలీ నీ ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపిఎస్ జెండా ఊపి ప్రారంభించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించండి హెల్మెట్ ధరించండి. తమ ప్రాణాలను కాపాడుకోండి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీని వై జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం స్థానిక ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగాఅవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపిఎస్. సిఐ అనుముల శ్రీనివాస్.ఎస్ఐ తాజుద్దీన్.ఆర్టీఏ రాష్ట్ర



డైరెక్టర్ వసంత శ్రీనివాస్. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న. మండల అధ్యక్షుడు చిటమట రఘు. సాయిబాబా దేవాలయం కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ మాట్లాడుతూ. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాల భారీ నుండి తమను తాము రక్షించుకోవాలని సూచించారు.ప్రమాదకరమైన డ్రైవింగ్ ఎవరు కూడా చేయకూడదని. వాహనాలను ఓవర్టేక్ చేయకుండా నిదానమే ప్రధానం.. నిబంధనలు పాటిం చాలన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కువగా యువత రోడ్డు ప్రమాదాల బారిన పడి 60 వేలకు పైగా మృత్యువాత పడి రోడ్డు ప్రమాదాలలో భారతదేశం అగ్రస్థానంలో ఉందన్నారు. యువత నిత్యం మద్యం కు. డ్రగ్స్ కు బానిసై. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా. హెల్మెట్ ధరించకుండా. అతివేగంగా ప్రమా దకరంగా. డ్రైవింగ్ చేయడం ద్వారా నే ప్రమాదాలు చోటు చేసుకుంటు న్నాయని. తెలిపారు. స్థానికంగా గతంలో ఈ మధ్యకాలంలో జరిగిన రోడ్డు ప్రమాదాలను ఉదాహరణగా వివరిస్తూ ప్రమాద గల కారణాలను కళ్ళకు కట్టినట్టు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు ఆటో లు హెల్మెట్ ధరించకుండా . మద్యం సేవించి. పెట్రోల్ బంకులలో పెట్రోల్ కు వెళ్ళినప్పుడు. అట్టివారికి పెట్రోల్ పోయకుండా నిరాకరించాలని. కఠినమైన చర్యలు తీసుకోవాలని పలువురు గ్రామ పెద్దలు పోలీస్ అధికారులకు సూచించారు. రోడ్డుకు ఇరువైపులా పలువు వ్యాపారస్తులు రోడ్డును ఆక్రమించుకొని ఫ్లెక్సీలు వాల్ పోస్టర్లు రోడ్లపై చిన్నచిన్న బడ్డీ కోట్లు ఏర్పాటు చేయడం ద్వారా. రోడ్డు కనిపించకుండా పోయి ప్రమాదాలకు కారణమవుతున్నాయని. వాటి తొలగింపునకు చర్యలు తీసుకోవాలని అధికారులనూ కోరారు.మెకానిక్ దారులు. బైక్ షోరూం వారు. వాహనాలకు రేడియం స్టిక్కర్లు. మిర్రర్లు ఏర్పాటు చేసుకోవాలని. సూచనలు జారీ చేయాలని. కొన్ని వాహనాలకు సైడ్ మిర్రర్లు లేకపోవడం ద్వారా వెనుక నుండి సైడ్ వచ్చే పెద్ద వాహనాలు కనిపించక వాహనదారుల తప్పిదా వల్ల కూడా ప్రమాదాలు జరుగుతూనే తెలిపారు.163జాతీయ రహదారి పై వేరే దేశానికి చెందిన ఓ యువకుడు సైకిల్ యాత్ర చేసుకుంటూ సైకిల్ పై హెల్మెట్ ధరించి ప్రయాణం చేయడం చూసిన స్థానిక ఎస్సై తాజుద్దీన్ ఆ సైకిల్ యాత్రికుని పిలిచి వేదిక పైకి గౌరవంగా ఆహ్వానించి. సైకిల్ పై ప్రయాణించే ముందు కూడా తలకు హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ఉపయోగాలు నష్టాలు. ఆ యాత్రికుడు ద్విచక్ర వాహనదారులకు ఆటో డ్రైవర్లకు. స్పష్టంగా వివరించాడు. ఇట్టి యాత్రికుని అధికారులు వాహనదారులు ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం ఏ ఎస్పీ శివం ఉపాధ్యాయ చేతుల మీదుగా పలువురు వాహనా దారులకు రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటుచేసిన అవగాహన సదస్సు లో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లు ఉచితంగా పంపిణీ చేశారు. హెల్మెట్ ధరించి ప్రయాణం చేస్తామని. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని ద్విచక్ర వాహనదారులు ఆటో డ్రైవర్లు యువత ప్రమాణం చేశారు. రోడ్డు నివారణ చర్యలు. హెల్మెట్ ప్రాముఖ్యతపై ఏటూర్ నాగారంకు చెందిన ప్రముఖ నటుడు మిమిక్రీ ఆర్టిస్ట్ . డాన్స్ మాస్టర్ ఉపాధ్యాయులు కోడి వెంకట్ గతంలో రోడ్డు ప్రమాదాలు నివారణ ప్రాణాల విలువపై ఒక ఆల్బమ్ చిత్రీకరించారు. ఈ సందర్భంగా అధికారులు వాహనదారులు ఆయనను అభినందించారు.ఈ కార్యక్రమంలో సివిల్ సిఆర్పిఎఫ్ పోలీసులు ద్విచక్ర వాహనదారులు ఆటో డ్రైవర్లు ప్రజా ప్రతినిధులు యువత తదితరులు పాల్గొన్నారు

## నూతన ఎస్ ఐ సుధాకర్ ను సన్మానించిన టేకుమట్ల బిఆర్ఎస్ పార్టీ నాయకులు



టేకుమట్ల జనవరి 17 మేజర్ న్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్ఐ గా దాసరి సుధాకర్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బి.ఆర్.ఎస్ పార్టీ మండల నాయకులు కలిసి మర్యాదపూర్వకంగా శాలువతో సన్మానం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్ శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సట్ల రవి గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆకునూరు తిరుపతి, మాజీ ఎంపీటీసీ ఆది రఘు, పింగిలి వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ బందెల నరేష్, మాజీ సర్పంచులు ఉద్దమారి మహేష్, పొన్నం చంద్రయ్య, నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్, చదువు మహేందర్ రెడ్డి, పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ మారం లింగారెడ్డి, టేకుమట్ల గ్రామ శాఖ అధ్యక్షుడు నిమ్మల స్వామి, గిరవెన భాస్కర్, పెర్కారి నర్సింగరావు, నేరెళ్ల రామకృష్ణ గౌడ్, ప్రభాకర్ రావు, గువ్వాడి లక్ష్మణ్, మహేష్, రాజయ్య, మహేందర్ కట్ల శ్రీనివాస్, చిలుకాని శంకర్, నూనేటి కుమార్, పెసరు ప్రకాష్, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**సింగరేణి జియం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి**



గణపురం రూరల్ జనవరి 17 మేజర్ న్యూస్ సూర్య: సింగరేణి ఆధ్వర్యంలో ఈ నెల 19 న నగరంపల్లిలో నిర్వహించనున్న ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. భూపాలపల్లి ఏరియాలోని ఓసీ-3 ప్రాజెక్ట్ ప్రభావిత గ్రామ ప్రజలకు రేమెడియేషన్ మేజర్లో భాగంగా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలి పారు.ఈ నెల 19 ఆదివారం ఉదయం 8 గంటలకు నగరంపల్లి ప్రాథమిక పాఠశాలలో సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని జిఎం తెలిపారు ఈ వైద్య శిబిరంలో నిపుణులైన సింగరేణి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు 2డీ-ఎకో పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేస్తారని డీజీఎం పర్సనల్, అధికార ప్రతినిధి కె. మారుతి తెలిపారు. నగరంపల్లి కొండంపల్లి, ధర్మారావుపేట పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై సింగరేణి సంస్థ అందిస్తున్న ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## కొత్తకొండ వీరభద్ర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే పల్లా



హనుమకొండ జనవరి 17 సూర్య న్యూస్: ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన భీమదేవరపల్లి మండలంలోని సుప్రసిద్ధ కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు మకర సంక్రాంతిని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణ కుంభం, గుమ్మడి కాయతో ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే పల్లా వేద ఆశీర్వచనం స్వీకరించి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. అనంతరం కోరిన వరాలు ఇచ్చే కొంగు బంగారం కొత్తకొండ విరభద్ర స్వామి ప్రజలందరిని చల్లగా చూడాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమం లో మాజి జడ్పీటీసీ చాడ సరిత, మండల ఇంచార్జి భూపతిరాజు,కార్యకర్తలు ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నుండి విద్యార్థులను కాపాడాలి

### అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి.

ములుగు ప్రతినిధి జనవరి17 మేజర్ న్యూస్ సూర్య : మత్తు పదార్థాల వినియోగం బారిన పడకుండా విద్యార్థులను కాపాడాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి. ఎక్సైజ్, పోలీసు అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై ఎక్సైజ్, పోలీస్ సహా వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో కళాశాలలు, వివిధ వసతి గృహాలను సందర్శించాలని అన్నారు. అక్కడ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి విద్యార్థులు పెడదోవ పట్టకుండా చూడాలని పేర్కొన్నారు. జిల్లాలో గంజాయి, డ్రగ్స్ వాడకం పూర్తిగా నిరోధించాలని సూచించారు. ఎక్కడైనా, ఎవరైనా డ్రగ్స్ వినియోగించినట్లు తెలితే వారికి డి అడిక్షన్ సెంటర్ లో కౌన్సిలింగ్ ఇప్పించాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ లు, ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల ప్రవర్తనను పరిశీలించాలని సూచించారు. ఏవైనా అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.అనంతరం పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో డిసిఆర్బీ డి ఎస్ పి కిషోర్, ఆంటీ నార్కోటిక్ డి ఎస్ పి సైదులు, కలెక్టరేట్ కార్యాలయ సూపర్ ఇండెంట్ మహేష్ బాబు, డి ఈ ఓ పాణిని, డిఐఓ, సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.





## అన్నారం దర్గా ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి



పర్వతగిరి (జనవరి 17) సూర్యా న్యూస్ : పర్వతగిరి మండలంలోని అన్నారం గ్రామంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే అన్నారం షరీఫ్ యాకూబ్ బాబా దర్గా ఉత్సవాలు రెండు రోజుల నుంచి జరుగుతున్నాయి ఉత్సవాలు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు . ముజావర్లు ఎర్రబెల్లి దయాకర్ రావును సన్మానించి పూలమాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మనోజ్ గౌడ్ మాజీ ఎంపిటిసిలు షబ్బీర్ అలీ మాడుగుల రాజు మాజీ సర్పంచులు జడల కృష్ణ చినపాక శ్రీనివాస్ ఏర్పుల శ్రీనివాస్ బండి సంతోష్ యాకయ్య మనోహర్ పాషా గ్రామ ముఖ్య నాయకులు ముజావర్లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పోటీల్లో రాణించిన ఆర్డీఎఫ్ ఆర్చరీ అకాడమీ విద్యార్థులు

పర్వతగిరి ( జనవరి 17 )సూర్యా న్యూస్: పర్వతగిరి మండలంలోని కల్లెడ ఆర్ డి ఎఫ్ ఆర్చరి అకాడమీ ఆధ్వర్యంలో 44 వా జూనియర్ జిల్లా స్థాయి పోటీలు శుక్రవారం నిర్వహించారు.ఇందులో వరంగల్ జిల్లా నుంచి 50 పోటీదారులు పాల్గొన్నారు.వీరిలో ఆర్డిఎఫ్ అకాడమీ నుండి రికర్వ్ విభాగం లో 7 గురు గంగరాజు, త్రిషాల్, భరత్ ,అరవింద్, వెంకటేష్ మరియు విజయలక్ష్మి, స్వార్తి ఇండియన్ రౌండ్ కేటగిరీలో 9 మంది ఆదర్శ్, వినయ్, రామ్ చరణ్, మోహన్, అశ్విత్, అవినాష్,మరియు మానస, ప్రసన్న, త్రినవీరా 19.01.2025 హైదరాబాద్ కొల్లూరు లో జరగబోయే జూనియర్ విలువిద్య రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనబోతున్నారు అని ప్రిన్సిపాల్ అడెపు జనార్ధన్ తెలిపారు. ఈ అసందర్భంగా కోచ్ రేణు మండల్,వైస్ ప్రిన్సిపాల్ ఎ. రాజు మరియు అధ్యాపక బృందం అభినందనలు తెలుపారు.





## ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

### జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ చంద్రకళ

ములుగు ప్రతినిధి జనవరి 17 మెజర్ న్యూస్ సూర్య: సి ఎస్ సి హెల్త్ కేర్ వెల్ నెస్ సర్వీసెస్ సంస్థ నందు ల్యాబ్ టెక్నీషియన్స్ (ఫ్లెబొటమిస్ట్) ఉద్యోగానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ చంద్రకళ ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నందు రిజిస్టర్ అయినా కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు చేయుటకు ఎంఎల్ టి/ డిఎంఎల్ టి/ జియన్ఎం/ ఏఎన్ఎం/డిగ్రీ కోర్సు చేసిన వారు అర్హులు అని జనవరి 18 వ తేదీన జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ముఖాముఖి పరీక్షలు నిర్వించనున్నట్లు జిల్లాలోని నిరుద్యగ యువతి యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఈ పరీక్షలకు హాజరయ్యే వారు తమ ఒర్జినల్ సర్టిఫికెట్స్ బ్యాంక్ ,పాన్, ఆధార్, ఫొటోస్ తీసుకొని ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని వివరాల కోసం జిల్లా మేనేజర్ , డివిజనల్ మేనేజర్ ,హెచ్ ఆర్ 94408446172, 9949221105, 9652076728 ఫోన్ నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# గుడుంబా స్థావరాల పై ఎక్సైజ్,టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు

### ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి ద్విచక్ర వాహనం స్వాధీనం

వర్ధన్నపేట,17జనవరి(మేజర్ న్యూస్ సూర్య): ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ వర్ధన్నపేట పరిధిలోని వర్ధన్నపేట మండలంలోని నీలగిరి స్వామితండ,డీసీ తండ,రాయపర్తి మండలం మైలారం,పానిష్ తండ గ్రామ పరిసరాలలో వర్ధన్నపేట అధికారులు సిబ్బంది,వరంగల్ జిల్లా టాస్క్ ఫోర్స్ వరంగల్ అధికారి,సిబ్బంది కలసి సంయుక్తంగా నాటు సారాయి కేంద్రాలపై దాడులు నిర్వహించారు.ఈ దాడులలో ఐదుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేసి,ఒక ద్విచక్ర వాహనం స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు.అదేవిధంగా 22 లీటర్ల నాటు సారాయి, 160 కిలోల షుగర్,ఒక మొబైల్ స్వాధీన పరచుకుని 1200 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు తెలిపారు.ఈ దాడులలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ స్వరూప,డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ వరంగల్ ఇన్స్పెక్టర్ రమేష్ చందర్,ప్రొహిబిషన్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ గంగాధర్,హెడ్ కానిస్టేబుల్ శ్రీధర్, కానిస్టేబుళ్లు రమేష్ బాబు,అనిల్ కుమార్,ఎండీ ఇర్ఫాన్,పరశురాం, జగదీష్,సంతోష్,రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు.







### ఈ నెల 20 నుండి 24 వరకు సహాయ ఉపకరణముల ఎంపిక శిబిరములు

**-అలెంకో వారి సహకారంతో**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,జనవరి.17 మేజర్ న్యూస్( సూర్య ):జిల్లాలో దివ్యాంగులకు, వయోవృద్ధు లకు అలెంకో వారి సహకారంతో ఈ నెల 20 నుండి 24 వరకు సహాయ ఉపకరణముల ఎంపిక శిబిరములు నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి యం. ధనమ్మ ఓ ప్రకటన లో పేర్కొన్నారు.మహబూబాబాద్ గిరిజన భవనం లో 21న మరిపెడ ఇండోర్ స్టేడియం, 22న డోర్నకల్ మండలం రత్నం ఇంజనీర్ హౌస్ ప్రక్కన హాల్ లో,23న తొర్రూర్ రైతువేదిక లో,24న కొత్తగూడ రైతువేదిక నందు శిబిరములు నిర్వహిస్తున్నా మని దివ్యాంగులకు మరియు వయోవృద్ధులకు అవసరమైన సహాయ ఉపకరణములు (బ్యాటరీ ట్రైసైకిల్స్, వీల్ చైర్స్, ట్రైసైకిల్స్, వినికిడి యంత్రాలు, అంధుల చేతికర్రలు, వాకింగ్ స్టిక్స్ మొదలైన ఉపకరణములు ఎంపిక శిబిరములు నిర్వహిస్తున్నామని ఈ సదవకాశమును ఉపయోగించు కొవాలని శిబిరములకు హాజరయ్యే వారు తమ వెంట తప్పక యూ డి ఐ డి కార్డు, సదరమ్ మెడికల్ సర్టిఫికెట్, ఆధార్, రేషన్/ఆదాయం, పాస్ ఫోటోలు (2), యూ డి ఐ డికార్డు లేని వారు యూ డి ఐ డిపోర్టల్ నందు పేరును నమోదు చేసుకొని జిరాక్స్ ప్రతులను తెచ్చుకోవాలని తెలిపారు.ఇతర వివరములకు ఫోన్ నెంబర్ల లో 9133415312, 9177260816 సంప్రదించాలన్నారు

### అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ.

### అభివృద్ధి గురించి మాట్లాడే హక్కు బి ఆర్ ఎస్ పార్టీకి ఎక్కడిది

**పీసీసీ సభ్యులు పెండెం రామానంద్**



నర్సంపేట ,జనవరి 17, మేజర్ న్యూస్ (సూర్య):అభివృద్ధి చేసింది కాంగ్రెస్ పార్టీ,చేసేది కాంగ్రెస్ పార్టీ, అభివృద్ధి గురించి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతుంటే దయ్యం వేదాలు వల్లించినట్లు ఉంది అని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. శుక్రవారం రోజున కార్యకర్త ల సమావేశంలో పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ ప్రజలను ఐదు సంవత్సరాలు మోసం చేసి ఇప్పుడు అభివృద్ధి పై నిధులపై మాట్లాడే అర్హత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి అర్హత ఉందా అన్నారు. నిధులు తెచ్చిన మాట నిజం అయితే అభివృద్ధి ఎందుకు జరగలేదు,మీరు చేసిన అభివృద్ధి అస్తవ్యస్తంగా ఎందుకు తయారు అయింది.భగీరథ పేరుతో మీరు చేసిన రోడ్ల ధ్వంసం ఇంకా సాక్ష్యం గా ఉన్నాయి అవి కనిపించడం లేదా మీకు .కమిటీ హాల్స్, మోడల్ మార్కెట్ , నాన్ వెజ్ మార్కెట్ ,పాఖాల ఆడిటోరియం ఎందుకు పూర్తి కాలేదు పేరుకే పేపర్ లో నిధులు తెచ్చి అభివృద్ధి చేశాము అని నేటికీ ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు.ఇంకా ప్రజలు మోస పోవడానికి సిద్ధంగా లేరు,శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి సహకారం తో మీరు మధ్యలో వదిలేసిన పనులకు సంబంధించి నిధులు తెచ్చి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తాము అన్నారు.మాజీ ఎమ్మెల్యే నిధులతోనే ప్రస్తుత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అభివృద్ధి చేస్తున్నారని చోటా మోటా నాయకులు పత్రిక సమావేశాలు పెట్టి విమర్శించే ముందు మీరు చేసిన పనుల్లో నాణ్యత లేదని గతంలో విజిలెన్స్ ఎంక్వయిరీ జరిగిన విషయం మర్చిపోతున్నట్టున్నారు.రాబోయే ఎన్నికలలో రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసమే ఈ విమర్శలు చేస్తున్నారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అండదండలతో అధికారికంగా ఎదిగి స్వార్థం రాజకీయల కోసం పార్టీలు మారిన మీరు ఎమ్మెల్యే దొంతిని విమర్శించే హక్కు ఉందా ఆత్మ విమర్శన చేసుకోవాలి. మీరు భగీరథ పేరుతో ధ్వంసం చేసిన సీసీ రోడ్లను రూపాయలు 40కోట్లతో పట్టణంలో అన్ని వార్డుల్లో సీసీ రోడ్లను పూర్తిస్థాయిలో పూర్తి చేస్తున్నామని అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారు, సమయం వచ్చినప్పుడ వాళ్ళ తీర్పు ఇస్తారు, ఇకపై పత్రిక సమావేశాలు పెట్టి నైతిక విలువలు మర్చిపోయి మాట్లాడే చోటా మోటా నాయకుల పద్ధతిని మార్చుకోకపోతే ప్రజా క్షేత్రంలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్.

# రాజకీయ ప్రమేయం లేకుండా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి



**- సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ**

మరిపెడ,జనవరి 17,మేజర్ న్యూస్(సూర్య):కాంగ్రెస్ ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రవేశపెట్టబోయే రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు, భూమిలేని రైతు కూలీలకు కూలి భరోసా మొదలగు సంక్షేమ పథకాలు జనవరి 26వ తారీఖున ప్రారంభమయ్యె పథకాలన్నిటికీ గ్రామ సభలో అధికారులు పారదర్శకత పాటించి అర్హులైన ప్రతి ఒక్క పేదవారికి అన్ని సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాలని అధికారులకు అన్ని రాజకీయ పార్టీల నాయకులకు సహకరించాలని పార్టీలకు అతీతంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి లబ్ధిదారుల జాబితాలను గ్రామసభలో పారదర్శకత పాటించి అర్హులైన ప్రతివారికి ఎంపిక చేయాలని అదేవిధంగా వాన కాలంలో రైతు భరోసా ఆగి నందుకు దానిని కూడా కలిపి ఏకకాలంలో రెండు పంటల రైతు భరోసా డబ్బులు రైతుల అకౌంట్లో జమ చేయాలి ఇందిరమ్మ ఇండ్లను గ్రామ సభ ద్వారా అధికారులు రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేయాలి భూమిలేని కూలీలకు ఇచ్చే భరోసా పథకాన్ని ఉపాధి హామీ పనిని 20 రోజులు కనీసం చేయని వారిని కూడా ఈ పథకంలో లబ్ది దారులుగా చేకూర్చి వారికి ఈ పథకాన్ని కూడా వర్తింప చేయాలి నూతన రేషన్ కార్డులను ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న కొంతమందికి పేర్లు నూతన రేషన్ కార్డులలో జాబితాలో రాలేదు వాటిని కూడా అధికారులు పున పరిశీలించి అందరి లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు మంజూరు అయ్యే విధంగా చూడాలని కోరడం జరిగింది.ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి మల్లెపాక యాకన్న, ఏఐటీయూసీ నాయకులు నారాయణ,అంజి మొదలగువారు పాల్గొన్నారు

# మెగా మెడికల్ హెల్త్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలి



**-ఈ నెల 19న మెగా మెడికల్ హెల్త్ క్యాంప్**

**-జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐ.పి.ఎస్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 17,మేజర్ న్యూస్ (సూర్య ):మెగా మెడికల్ హెల్త్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐ.పి. ఎస్ అన్నారు.మహబూబాబాద్ పోలీస్ ల ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీ ఉదయం 9ల కు గంగారం మండలం బాలికల ఆశ్రమ పాఠశాల నందు గిరిజన ప్రాంతాల ప్రజలకు అత్యోత్తమ మెరుగైన వైద్య సేవలు అందించుటకై నిర్వహించనున్న మెగా మెడికల్ క్యాంప్ కు సంబంధించిన పోస్టర్ ను మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఆవిష్కరించారు.ఈ సందర్భం గా ఎస్పీ మాట్లాడుతూ 19 వ తేదీ ఆదివారం గంగారం మండలం లోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలయందు మెగా మెడికల్ క్యాంప్ ఏర్పర్చి అనుభవజ్ఞులైన గుండె, కంటి, చెవి ముక్కు, చర్మ మరియు వైద్యనిపుణులచే వైద్యం మరియు మందులు అందించడం జరిగితున్నారు. గంగారం, కొత్తగూడ, గూడూరు మరియు పరిసర ప్రాంత ప్రజలందరు సద్వినియోగం చేసుకోగలరు అని కోరారు.ముఖ్య అతిధిగా మంత్రి సీతక్క రానున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతి, గూడూరు సీఐ బాబురావు, టౌన్ సీఐ దేవేందర్, రూరల్ సీఐ సర్వయ్య, బయ్యారం సీఐ రవి, మరిపెడ సీఐ రాజకుమార్ అధికారులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు తరాలకు మన సాంస్కృతిక వైభవాన్ని చాటి చెప్పుదాం.... ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్







మహబూబాబాద్ టౌన్, జనవరి 17, మేజర్ న్యూస్(సూర్య):చిన్న జీయర్ స్వామి వారి అదేశనుసారం మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో ని యశోద గార్డెన్లో కళాకారులను ప్రోత్సహించే కార్యక్రమంలో పాల్గొన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే డా భూక్యా మురళి నాయక్. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంతరించి పోతున్న మన సాంస్కృతి సాంప్రదాయాలు పదిలంగా ఉంచేలా మనకు అన్న సంస్కృతి సంప్రదాయాలను చాటి చెప్పేలా శ్రీ శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామి 30 వ తారీకు ముడుపుగల్ లో గుడి ప్రారంభోత్సవ కార్యక్రమానికి కళలను, కళాకారులను,కళారూపాలను ప్రోత్సహించే ఈ శోభ యాత్రలో చిన్న జీయర్ స్వామివారి తో కళాకారులు వారితో పాటు మనం కూడా ఈ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేయాలని కోరుకుంటున్నాను. మనకు గతం లో ఉన్న ప్రాచీన కలలు మనం గోడలపై చూడాల్సి వస్తుంది అలా కాకుండా మన సంప్రదాయాలు మన భావితరాల వారుకూడా పాటించేలా చాటి చెప్పాలి అని అంతే కాకుండా చిన్న జీయర్ స్వామివారు తీసుకున్న గొప్ప నిర్ణయం చాలా సంతోషకరం దినికి భారీగా ప్రజలు కూడా రావాలి ఈ సందర్భంగా తెలియజేశారు.

## మెడికల్ కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే డా" భూక్యా మురళి నాయక్.





### మెడికల్ కాలేజ్ నిర్మాణ పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు



మహబూబాబాద్ టౌన్, జనవరి 17, మేజర్ న్యూస్(సూర్య):అధికారులతో చర్చించి పనుల పురోగతి పై చర్చించిన ఎమ్మెల్యే ..మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న మెడికల్ కాలేజ్ నిర్మాణం పూర్తి గా వాడకంలోకి రాకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మురళి నాయక్ శుక్రవారం మెడికల్ కళాశాలను సందర్శించిడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు, కాంట్రాక్టర్ల ను ఉద్దేశించి మాట్లాడారు..ఎంతో కష్టపడి చదివితే మెడికల్ కాలేజ్ లో సిటు లభిస్తుందని,అంతేకాకుండా ఎంతోమంది ప్రాణాలు కాపాడాలని వాళ్ళు వైద్య విద్యను ఎంపిక చేసుకొని చదువుతున్న విద్యార్థులకు ఇబ్బందులు కావొద్దు అని అన్ని విధాలుగా వారికి సౌకర్యాలు కల్పించాలని అన్నారు. వైద్య విద్య పట్ల నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతేకాకుండా వీలైనంత త్వరగా మెడికల్ కళాశాల,మరియు మెడికల్ భవన నిర్మాణ పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని పనులు వేగవంతం చేసి మార్చి నాటికి అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మెడికల్ కలశాల ప్రిన్సిపాల్ ,మరియుఆర్ అండ్ బి అధికారులు కళాశాల యాజమాన్యం కాంట్రాక్టర్ లు సంభందిత అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వీరన్న సేవలో ఎమ్మెల్యే పల్లా



భీమదేవరపల్లి, జనవరి 17(మేజర్ న్యూస్ సూర్య):కోరిన కోర్కెలు తీర్చే కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామిని శుక్రవారం జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి దర్శించుకున్నారు. వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆలయం వద్దకి చేరుకున్న ఎమ్మెల్యేకి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందుర్భంగా వీరభద్ర స్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మండపంలో స్వామివారి చిత్రపటం, తీర్ధ ప్రసాదాలతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు చెప్పారు. ఇందులో జాతర చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, ఈఓ కిషన్ రావు, స్థానిక నాయకులు ఉన్నారు.

## వికలాంగుడికి ఆర్థిక సాయం



నర్సంపేట, జనవరి 17, మేజర్ న్యూస్ (సూర్య):నర్సంపేట పట్టణానికి చెందిన రాజేందర్ అనే వికలాంగ యువకుడు యూనివర్సిటీ కళాశాలలో పీజీ ఉన్నత చదువు కోసం తను ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్న విషయం నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ని కలిసి తెలియచేశాడు,అక్కడే ఉన్న ఎమ్మెల్యే కుమారుడు దొంతి అవియుక్త్ రెడ్డి వెంటనే స్పందించి వికలాంగుడు రాజేందర్ కు 12 వేల రూపాయలు ఆర్థిక సాయం అందచేశారు. అంతే కాకుండా తనకు భవిష్యత్తులో ఎటువంటి సహాయం కావాలన్న అందిస్తానని మాట ఇచ్చారు. అడగగానే ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి,వారి కుమారుడుకి కృతజ్ఞతలు తెలియజేశాడు వికలాంగుడు రాజేందర్.

## నేడు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత



కమలాపూర్ జనవరి 17 మేజర్ న్యూస్ సూర్య :- హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని శనిగరం, గూనిపర్తి సబ్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాలకు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్నట్లు కమలాపూర్ విద్యుత్ శాఖ ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ మెయింటెనెన్స్, కొన్ని మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ ఏఈ కోరారు.

### విజేతలకు బహుమతులు ప్రదానం



డోర్నకల్ జనవరి 17: మేజర్ న్యూస్ (సూర్య)డోర్నకల్ మండలం తోడేళ్లగూడెం గ్రామంలో సంక్రాంతి పండగ సందర్భంగా గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. మొదటి బహుమతి కుంట కింగ్స్ రెండవ బహుమతి ఫ్రెండ్స్ యూత్ గెలుచుకున్నారు బాహుమతుల దాత చెన్నబోయిన కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెట్టు వెంకన్న,ఆంగోత్ వెంకన్న యాలమద్ది.వెంకయ్య,గ్రామా అధ్యక్షుడు నీరుడు నరేష్, వెన్నారం గ్రామ అధ్యక్షుడు తాళ్లపల్లి.రాము,మధు,నరేష్ వెంకట్,పిట్టల వెంకన్న గ్రామంలోని యువకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన సీసీ రోడ్లనిర్మాణ పనుల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్





మహబూబాబాద్ టౌన్, జనవరి 17, మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలో ఈదులపూసం పల్లి 1వ వార్డ్ లో సీడీఎఫ్ నిధులతో మంజూరైన సుమారు 5 లక్షల రూపాయల వ్యయంతో నూతన సీసీ రోడ్లనిర్మాణ పనుల్లో ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ చేశారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజల నిర్ణయాలకే అధిక ప్రాధాన్యత అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే తమలక్షమని ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ అన్నారు,పార్టీలకు అతీతంగా గ్రామ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు, నిర్ణీత కాలంలో నిర్మాణ పనులను పూర్తి చేయాలని, నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో చైర్మన్, వార్డ్ కౌన్సిలర్లు, జిల్లా నాయకులు, పట్టణ నాయకులు,కార్యకర్తలు, అధికారులు తదతరులు పాల్గొన్నారు...

## తెలంగాణ ఉద్యమకారుల పాదయాత్రను విజయ వంతం చేయండి

కేసముద్రం,జనవరి 17, మేజర్ న్యూస్ (సూర్య):ఈ నెల 19 వ తేదీన అనంతారం దేవస్థానం నుండి మహబూబాబాద్ అమరవీరుల స్మారక స్థూపం వరకు తెలంగాణ ఉద్యమకారుల పాదయాత్ర ఉంటుందని, ఉద్యమకారులందరూ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఉద్యమకారుల ఫోరం కేసముద్రం మండల అధ్యక్షులు చాగంటి కిషన్ కోరారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో చేపడుతున్న ఉద్యమకారుల పాదయాత్ర,ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర సాధనకై పోరాడిన ఉద్యమకారులు పెద్ద ఎత్తున కదిలి వచ్చి పాదయాత్రను,ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. గత ఎన్నికలలో తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల ను వెంటనే నెరవేర్చాలని, ప్రతి ఉద్యమకారున్ని గుర్తించి ప్రస్తుతం ఇస్తున్న ఇందిరమ్మ ఇండ్లలో, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి పథకంలో ఉద్యమ కారులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, నెలకు రూ.25 వేల ఫించన్, నివాస స్థలం ఇవ్వాలని చాగంటి కిషన్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం మండల కార్య నిర్వాహక అధ్యక్షులు మాంకాల కట్టమల్లు, ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్, కోశాధికారి దామరకొండ ప్రవీణ్ కుమార్, గౌరవ సలహాదారులు గుగులోతు దస్రూ నాయక్, గుంజపొడుగు కొమ్మన్న, మోడెం రవీందర్ గౌడ్, భట్టు శ్రీనివాస్,ఎన్.అశోక్ స్టాలిన్,ఉపాధ్యక్షులు కొలిపాక వెంకన్న,గంధసిరి సోమన్న, మోడెం వెంకటేశ్వర్లు,మంద భాస్కర్, కార్యదర్శులు దండు శ్రీనివాస్,చందా గోపి,శివారపు శ్రీధర్, తరాల సంపత్, కూన భద్రాద్రి పాల్గొన్నారు.

# ప్రభుత్వ అధికారులు.. ప్రజా సేవకులు











**మల్యాల అర్టికల్చర్ ను సందర్శించి, సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్ ప్రభుత్వ అధికారులు అంటే ప్రజలకు సేవకులు అని ఎమ్మెల్యే మురళీ నాయక్ అన్నారు.**

మహబూబాబాద్ టౌన్, జనవరి 17, మేజర్ న్యూస్(సూర్య): మాల్యాల ఆర్టికల్చర్ ను సందర్శించి, సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్.ఆర్టికల్చర్ లో ఉద్యోగులు ,శాస్త్రవేత్తలు ప్రజలు అందుబాటులో ఉండాలన్నారు.ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవని అన్నారు. కె.వి.కె పాఠశాల లో పరిశోధన లు చేసిన కొత్త రకం వంగడాలను స్థానిక రైతులకు ఇవ్వాలని సూచించారు. అంతేకాకుండా రైతులు హార్టికల్చర్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు అధికారులు సరిగా స్పందించక పోతే నేరుగా నా దృష్టికి తీసుకు రండి నేను నేరుగా వస్తా అన్నారు.పంట పొలాల్లో రైతులు అధిక మొత్తంలో పురుగుల మందులు చల్లడం వలన భూసారం తగ్గి పంట దిగుబడులు కూడా తక్కువగా వస్తాయి కావున పరిశోధకులు చూపించిన విధంగా మీరు పాటించండి పంట దిగుబడులు పెంచుకోవాలి సూచించారు.ఈ కార్యక్రమంలో పరిశోధన అధికారులు ,జిల్లా నాయకులు,గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రతీ ఒక్కరు బాధ్యతా యుతంగా ట్రాఫిక్ నియమాలు పాటించాలి







**-ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,జనవరి17, మేజర్ న్యూస్ (సూర్య ):ప్రతీ ఒక్కరు బాధ్యతా యుతంగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు.రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం తొర్రూర్ పట్టణంలోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ హాల్ లో రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ మరియు రవాణా శాఖ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు బాధ్యత యూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, హెల్మెట్ ధరించాలని అన్నారు. అనంతరం రవాణా శాఖ అధికారులు రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై వివరిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పక్కాగా పాటించాలని అధిక దూరం ప్రయాణించినప్పుడు విశ్రాంతి తీసుకోవాలని, శీతాకాలం వర్షాకాలం లలో రోడ్డుపై ప్రయాణించే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై అందరికీ అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, తేదీ జనవరి 1 నుండి 31, వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం హెల్మెట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామ చంద్రయ్య, తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, డి టి ఓ జైపాల్ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం.సాయి చరణ్, మదర్ వాలంటరీ ఆర్గనైజేషన ప్రతినిధి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయం

డోర్నకల్ జనవరి 17: మేజర్ న్యూస్ (సూర్య)డోర్నకల్ మండలంలో శనివారం నాడు 33/11కేవీ డోర్నకల్ సబ్ స్టేషన్ లో విద్యుత్ మరమ్మత్తుల కారణంగా ఉదయం 9నుంచి మధ్యాహ్నం 12:30 వరకు డోర్నకల్ టౌన్,అమ్మపాలెం, బంజర,సీతారాంపురం,ఉయ్యాలవాడలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ అధికారులు తెలిపారు

### ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరిని గుండెల్లో దాచుకుంటాం ..."

**పుట్ట రవి మాదిగ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు**

**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులుగద్దల సుకుమార్ మాదిగ**




హసన్పర్తి, జనవరి 17, మేజర్ న్యూస్ (సూర్య).జనవరి 20న హనుమకొండలో భారీ స్థాయిలో నిర్వహించబోతున్న వేల గొంతులు - లక్షల డప్పుల సన్నాహక మహా ప్రదర్శనకు ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి వేలాది డప్పులతో విజయవంతం చేయలని ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు పుట్ట రవి మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ పిలుపునిచ్చారు. గురువారం హసన్పర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ఎం ఎస్ పి జిల్లా కార్యదర్శి రాజరపు భిక్షపతి మాదిగ ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిథులుగా పాల్గొన్న పుట్ట రవి మాదిగ , గద్దల సుకుమార్ మాదిగల మాట్లాడుతూ.. ఎస్సీలలో ఉమ్మడి రిజర్వేషన్ విధానం అమలు కావడం వల్ల ఒక్క మాల కులం మాత్రమే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని ,కానీ ఎస్సీ వర్గీకరణ అమలు జరిగితే ఎస్సీలలో 59 కులాలు అభివృద్ధి చెందుతారని అన్నారు. అందరికీ న్యాయం జరగడాన్ని ఓర్చుకోలేని స్వార్థపరులైన మాలలు ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణకు కేవలం ఒక్క మాల కులంలోని స్వార్థపరులె వ్యతిరేకం తప్ప సమాజం మొత్తం అంగీకరిస్తుందని అన్నారు. ఇప్పటి వరకు ఎస్సీ వర్గీకరణను ఎందుకు వ్యతిరేకిస్తున్నారో మాలలు ఒక్క శాస్త్రీయ కారణం చెప్పలేదని అన్నారు. కానీ ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలుపుతున్న బిసి, ఒసి, ఎస్టీ మైనార్టీ, మహిళా నేతలను అసభ్య పదజాలంతో దూషిస్తూ , పైశాచిక దాడులు చేయడం మాలల నీచపు మనస్తత్వనికి నిదర్శనమన్నారు. సమాజంలో అన్ని కులాలు అన్ని వర్గాల ప్రజలు ఎస్సీ వర్గీకరణను కోరుతున్నారని ,వారిని దుషించి మాలలు సమాజంలో ఒంటరిగా మిగిలిపోవద్దని హితవు పలికారు. సామాజిక మాధ్యమాల్లో బూతులు మాట్లాడి, అసభ్య పదజాలంతో దూషించి , అనాగరిక పద్ధతులు అవలంభించి ఎస్సీ వర్గీకరణను బలపరిచే శక్తులను అడ్డుకోలేరని అన్నారు. ఎస్సీ వర్గీకరణను బలపరుస్తున్న డా. పృథ్వీ రాజ్ యాదవ్, విమలక్క, తెలంగాణ విఠల్, ఇస్మాయిల్, దరువు అంజన్న, రేలారే గంగా, నల్లగొండ గద్దర్, మొదలగు నాయకులను మాదిగ జాతి గుండెల్లో పెట్టుకుంటుందని అన్నారు. వారి నిబద్ధత చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ అమలు కాకుండా జరుగుతున్న ఈ ఘోరమైన కుట్రలను ఎదుర్కోవడం కోసమే ఫిబ్రవరి 7 న హైదరాబాద్ లో వేల గొంతులు లక్షల డప్పుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. దాన్ని జయప్రదం చేయడం కోసమే ఈ నెల 20 న హనుమకొండలో వేలాది డప్పులతో సన్నాహక మహా ప్రదర్శన నిర్వహిస్తున్నామని , ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎం ఆర్ పి ఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ, అతిథులుగా ఎస్టీ,బీసీ, ఓసి, మైనార్టీ,ఎస్సీ కుల సంఘాల నేతలు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి గ్రామం నుండి తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మద్దతుగా వచ్చిన కాంగ్రెస్, బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఆరెపల్లి పవన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# జంగాలపల్లి క్రాస్ రోడ్ ప్రత్యేక గ్రామపంచాయతీ చేయాలి



ములుగు రూరల్, జనవరి 17 ( మేజర్ న్యూస్ సూర్య) : మండలంలోని జంగాలపల్లి క్రాస్ రోడ్డు ను మూడు ముక్కలుగా చేసి అక్కడి ప్రజలకు పరిపాలన సౌలభ్యం లేకుండా చేశారని, ఇప్పటికైనా జంగాలపల్లి క్రాస్ ను ప్రత్యేక గ్రామపంచాయతీగా గుర్తించాలని జంగాలపల్లి క్రాస్ కు చెందిన ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పంచాయతీల విభజనలో భాగంగా గత ప్రభుత్వం జంగాలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని బంజేరుపల్లిని, క్రాస్ రోడ్డు కలుపుకొని గెజిట్లో నమోదయ్యిందని, స్థానిక నాయకులు, రాజకీయ ఒత్తిడితో రాత్రికి రాత్రి గెజిట్లో ఉన్న క్రాస్ రోడ్ ను తొలగించి మ్యాపులో లేని కొత్త గడ్డను నమోదు చేసి బంజరుపల్లెను గ్రామపంచాయతీ చేశారని వారు ఆరోపించారు.

జంగాలపల్లి క్రాస్ రోడ్ పరిధిలో అంగడి ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకొని జంగాలపల్లి, ఇంచర్ల, బంజరుపల్లి గ్రామాల నాయకులు క్రాస్ రోడ్ ను ప్రత్యేక గ్రామపంచాయతీ అడ్డుకుంటున్నారని, జంగాలపల్లిక్రాస్ రోడ్డును ప్రత్యేక గ్రామపంచాయతీగా ప్రకటించాలని క్రాస్ రోడ్డు ప్రజలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కూనూరు సాంబయ్య, హరినాథ్, మహేందర్, రమేష్, రాజు, సారయ్యలతోపాటు తదితరులు ఉన్నారు.

# గోవిందరావుపేట వద్ద బస్సు ప్రమాదం



### పత్తి చేనులోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

గోవిందరావుపేట, జనవరి 17 (మేజర్ న్యూస్ సూర్య)ములుగు జిల్లాలో శుక్రవారం మధ్యాహ్నం ఘోర ప్రమాదం తప్పింది. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయి వద్ద ఆర్టీసీ బస్సు అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ప్రయాణి కులకు స్వల్పంగా గాయాలు అయ్యాయి. ప్రమాద సమయంలో బస్సులో 50 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. హనుమకొండ నుండి మంగపేటకు వెళు ్తన్న క్రమంలో బస్సు రన్నింగ్‌లో ఉన్నప్పుడు స్టీరింగ్ సమస్య తలెత్తిందని, దాంతో బస్సు పొలాల్లోకి దూసుకెళ్లిందని డ్రైవర్ తెలిపారు.

# మద్యానికి డబ్బులు ఇవ్వలేదని... పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య

గీసుగొండ జనవరి 17 మేజర్ న్యూస్ (సూర్య)మద్యానికి డబ్బులు ఇవ్వలేదని బాదావత్ రమణి అనే మహిళ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని నందనాయక్ తండా గ్రామంలో జరిగింది.పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.నందనయక్ తండా గ్రామానికి చెందిన బాదావత్ రమణి అనే మహిళ (59సం) మద్యానికి బానిసై,ప్రతిరోజు మద్యం తాగుతూ డబ్బులు ఇవ్వమని గొడవ పడుతూ ఉండేది.17వ తేదీన ఉదయం 8 గంటల సమయంలో రమణి డబ్బులు ఇవ్వమని ఆమె కొడుకు భాగవత్ స్వామిని అడగగా డబ్బులు లేవని అతను వ్యవసాయ బావి వద్దకు వెళ్లిపోగా,ఆమె ఇంటిలో ఉన్న మోనోక్రోటోఫస్ పురుగుల మందు తాగగా,గమనించిన స్వామి కూతురు ఇంటి ముందున్న మల్లయ్య కు తెలుపగా మల్లయ్య స్వామికి ఫోన్ లో సమాచారం ఇవ్వగా వెంటనే తల్లిని రమణని ఎంజీఎం హాస్పిటల్ కి తీసుకెళ్ళాడు.చికిత్స పొందుతూ 17వ తేదీన ఉదయం చనిపోయిందని మృతురాలు కొడుకు బాదావత్ స్వామి దరఖాస్తు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గీసుగొండ సీఐ మహేందర్ తెలిపారు.

## వేల గొంతులు,లక్ష డప్పుల మహాధర్నా కు కదిలి రండి

### జిల్లా ఇన్చార్జి పల్లె ఉదయ్

### పాలీ టెక్నికల్ కళాశాలలో

### ఎమ్ ఈ ఎఫ్ నాయకుల సమావేశం




వరంగల్ ప్రతినిధి జనవరి17 మేజర్ న్యూస్(సూర్య) వరంగల్ జిల్లా లోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ యూనిట్ నందు పాలిటెక్నిక్ కళాశాల ఇంచార్జ్ ఈ. నర్సింగరావు మాదిగ ఆధ్వర్యంలో ఎమ్ ఈ ఎఫ్ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాదిగ ఉద్యోగుల ఫోరం (ఎమ్ ఈ ఎఫ్) వరంగల్ జిల్లా ఇంచార్జ్ పల్లె ఉదయ్ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లె ఉదయ్ మాదిగ మాట్లాడుతూమహాజన నేత మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకుఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరుగుతున్న వేల గొంతులు లక్షల డప్పుల మహాధర్నా ను విజయవంతం చేయడానికి కదిలి రావాలని పిలుపునిచ్చారు.అందులోభాగంగా ఈ నెల 20న సన్నాహక డప్పుల ప్రదర్శనకు వరంగల్ మరియు హనుమకొండ జిల్లాలకు విచ్చేస్తున్న మంద కృష్ణ మాదిగ రాక కు మద్దతు గా మాదిగ ఉద్యోగులు తరలి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో కె సతీష్ కుమార్ మాదిగ,బి ప్రసాద్ మాదిగ,ఎల్లయ్య మాదిగ,సునీల్ కుమార్ మాదిగ,రేణుక మాదిగ,చంద్రమ్మ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## యువకులు దేశ రక్షణ కొరకై రాజకీయాలను శాసించాలి-కామ్రేడ్ ఇరుగు అనిల్

### పి వై ఎల్ జిల్లా సహాయ కార్యదర్శిగా ఇరుగు అనిల్



నెల్లికుదురుజనవరి17 మేజర్ న్యూస్(సూర్య) యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ దేశరక్షణ కొరకై రాజకీయాలను శాసించాలని కామ్రేడ్ ఇరుగు అనిల్ అన్నారు.శుక్రవారంజిల్లా కేంద్రంలోప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా కమిటీవిలీన సమావేశంలో మండలంలోని బంజర గ్రామానికి చెందినకామ్రేడ్ ఇరుగు అనిల్ ను పి వై ఎల్ జిల్లాకమిటీ సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నారు. అనంతరంఅనిల్ మాట్లాడుతూ విప్లవ ప్రజా సంఘాలు50 సంవత్సరాల చరిత్రలోచీలుక తప్ప విలీనం అనేది జరగలేదని,రెండు విప్లవ ప్రజాసంఘాలువిలీనమై చరిత్ర సృష్టించారని అన్నారు.అనేక సవాళ్లుమనముందు ఉన్నదేశంలో,రాష్ట్రంలోకులం మతండబ్బు రాజకీయాలను శాసిస్తుందని,వాటికి వ్యతిరేకంగా యువకులు నిరంతరం చైతన్య పరుస్తూ ఉద్యమాలనునియమించాలని పిలుపు నిచ్చారు.తనపై నమ్మకంతోకమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నం దుకువారికి విప్లవ అభినందనలు తెలియజేశారు.

# 20న జరిగే లక్ష డప్పులు- వేల గొంతుల సన్నాహక మహా ప్రదర్శనను విజయవంతం చేయండి




### హరిత కాకతీయలో వేల గొంతులు - లక్ష డప్పుల కార్యక్రమానికి మద్దత్తుగా రౌండ్ టేబుల్ సమావేశం

### పాల్గొన్న కుల, ప్రజా సంఘాల నాయకులు

### ప్రముఖ కవి రచయిత మిట్టపల్లి సురేందర్

### బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్

హసన్పర్తి, జనవరి 17, మేజర్ న్యూస్ (సూర్య). శుక్రవారం హరిత కాకతీయలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ నేతృత్వంలో అన్ని కుల సంఘాలు ప్రజాల సంఘాల నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ.. వేయి స్తంభాల గుడి నుండి అంబేద్కర్ విగ్రహం వరకు మహా ర్యాలీ ప్రదర్శన ఉంది. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా మందకృష్ణ మాదిగ విచ్చే స్తున్నారు. కుల, ప్రజా సంఘాల నాయకులు అధిక సంఖ్యలో వచ్చి మహా ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరగబోయే వెయ్యి గొంతులు లక్ష డప్పుల మండే మాదిగల గుండె చప్పుడు దండోరా సాంస్కృతిక మహా ప్రదర్శన విజయవంతంకై హైదరాబాదులో జరిగే ప్రదర్శన విజయవంతం చేయాలని కోరడం జరిగింది.ఈ సమావేశానికి అతిధులుగా కవి, రచయిత మిట్టపల్లి సురేందర్, బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గార్లు హాజరై మాట్లాడుతూ.. అదే విధంగా ప్రజాసంఘాల నాయకులు కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ..గౌరవ సుప్రీంకోర్టు తీర్పును తెలంగాణ రాష్ట్రంలో తక్షణమే అమలు చేయాలని, వర్గీకరణ చేస్తే విజయోత్సవం లేకుంటే సర్కారుకు చావు డప్పే అని, దండోరా దండయాత్ర చూపిస్తామన్నారు. ఎస్సీలలో ఉన్నటువంటి అన్ని కులాల ప్రజలకు విద్యా, ఉద్యోగ రంగాలతో పాటు అన్ని రంగాలలో జనాభా ప్రాతిపదికన సమాన వాటా దక్కాలనే ప్రధాన ధ్యేయంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకై 30 సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం చేస్తున్నామని, సుప్రీంకోర్టు వర్గీకరణకు అనుకూలంగా ఇచ్చిన తీర్పును తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని అదేవిధంగా మాలల కుట్రలు తిప్పి కొట్టేందుకు ప్రతి మాదిగ బిడ్డ డప్పు సంకనేసుకుని ఫిబ్రవరి 7న జరిగే "వెయ్యి గొంతులు- లక్ష డప్పులు" మాదిగల సాంస్కృతిక మహా ప్రదర్శనకు తరలిరావాలని పిలుపునివ్వడం జరిగింది.

వర్గీకరణ మీద దేశవ్యాప్తంగా వేసిన కమీషన్లు, కమిటీలు వర్గీకరణకు సానుకూలంగా ప్రభుత్వాలకు నివేదికల సమర్పించాయని ఆయా పార్టీలు మేనిఫెస్టోలో కూడా వర్గీకరణకు అనుకూలంగా ఉన్నాయని అయినా కూడా కొంతమంది స్వార్థ మాల రాజకీయ నాయకులు వర్గీకరణ జరగకుండా అడ్డుకుంటున్నారని ధ్వజమెత్తారు. సమాజంలో ఉన్న అన్ని వర్గాలు వర్గీకరణ ఉద్యమానికి బాసటగా నిలిచాయన్నారు. లక్షల కోట్లు సంపాదించిన గడ్డం వివేక్ కుటుంబం రాజకీయ రూపంలో ఆగస్టు 1 తేదిన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు కాకుండా వర్గీకరణ జరగకుండా సామాజిక న్యాయానికి అడ్డుపడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తి గతంగా వర్గీకరణకు సానుకూలంగా ఉన్న ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అడ్డుపడుతున్నాడన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ కలలు కన్నా రిజర్వేషన్ల సమాన పంపిణీయే వర్గీకరణ ఉద్యమం అన్నారు. ఇన్ని ఏళ్ళగా రిజర్వేషన్ల ఫలాలను మాల సామాజిక వర్గం వారే వారి జనాభాకు మించి లబ్ధి పొందుతున్నారన్నారు. వర్గీకరణ ఉద్యమం ఎవరికి వ్యతిరేకం కాదన్నారు. ఎం ఆర్ పి ఎస్ సమాజంలో ఉన్న అన్ని వర్గాల కోసం పొరటం చేస్తుందన్నారు, మాదిగ, ఉపకులాల విద్యార్థులకు విద్య ఉద్యోగ అవకాశాలు రావాలంటే జీవితాలు బాగుపడాలంటే వర్గీకరణ జరగాలని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయకుండా మాట తప్పి ముందుకెళ్తుందని తక్షణమే వర్గీకరణ చేయాలని అదేవిధంగా వర్గీకరణ వ్యతిరేకుల కుట్రలు అడ్డుకునేందుకు భూమి ఆకాశం దద్దరిల్లేలా మాదిగల మండే గుండె చప్పుడును ప్రపంచానికి తెలియజేసేందుకు ఫిబ్రవరి 7 న హైదరాబాదులో తలపెట్టిన "వెయ్యి గొంతులు -లక్ష డప్పుల" మాదిగల సాంస్కృతిక మహా ప్రదర్శన విజయవంతం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలోమంద కుమార్ మాదిగ, బొడ్డు దయాకర్ మాదిగ, బొచ్చు తిరుపతి మాదిగ, రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోపు జైపాల్రెడ్డి, మేకల కేదార్ యాదవ్, బైరపాక జయకర్ బార్ కౌన్సిలింగ్ సభ్యులు, వీరదాసు వెంకటరత్నం మాదిగ లాయర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు నీలా శ్రీధర్ రావు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తండూరి మోహన్, వేల్పుల సూరన్న కాపు, బుట్టి శ్యామ్, జాతీయ బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు రామచంద్రయ్య యాదవ్, ఎమ్మార్పీఎస్ నాయకులు సంఖ్యలో పాల్గొన్నారు.

# సూరి పోరాటం అజరామరం




### -సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి.

కురవి జనవరి 17,మేజర్ న్యూస్ (సూర్య ): సిపిఐ జిల్లా నాయకులు సురేందర్ కుమార్ (సూరి) పోరాటం అజరామరం అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కురవి మండల కేంద్రం సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో సిపిఐ జిల్లా నాయకులు సురేందర్ కుమార్ (సూరి) రెండవ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనం గా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ సురేందర్ కుమార్ చిన్ననాటి నుండే కమ్యూనిస్ట్ రాజకీయాలకు ఆకర్షితులై మూడు దశాబ్దాలుగా అనేక ప్రజా పోరాటాలకు నాయకత్వం వహించారని ఆయన అన్నారు. అనునిత్యం పార్టీ విస్తరణకు కృషి చేసి, ఎన్ని ప్రలోభాలు, ఆటంకాలు ఎదురొచ్చిన తుది శ్వాస వరకు పార్టీలోనే కొనసాగిన అంకిత భావం కల నాయకుడు అని కొనియాడారు. తను నమ్మిన సిద్ధాంతం తో చివరి వరకు పోరాటం చేస్తూ ప్రజా ఉద్యమాలు కొనసాగించిన సూరి స్ఫూర్తితో ఉద్యమాలు కొనసాగించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పిలుపు నిచ్చారు. కార్యక్రమం లో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్ బుర్ర సమ్మయ్య తురక రమేష్ దొంతు రామ్మూర్తి కన్నే వెంకన్న దూదికట్ల సారయ్య బొల్లం ఉప్పలయ్య కలగూర నాగరాజు నిలిగొండ నాగేశ్వరరావు, కాంగ్రెస్ కురవి పట్టణ అధ్యక్షులు నారాయణ రాజేందర్ కుమార్,వేణు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కార్పొరేటర్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



వరంగల్ ప్రతినిధి జనవరి17 మేజర్ న్యూస్(సూర్య)శివ నగర్ కు చెందిన మాజీ కార్పొరేటర్ కామిశెట్టి కోటేశ్వరమ్మ భర్త వెంకటేశ్వర్లు ఇటీవల మరణించగా శుక్రవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని నింపారు.అలాగే వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించిన వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్.ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ చైర్మన్ టి. రమేష్ బాబు, ఆడెపు నగేష్, సింగిరెడ్డి యశోద తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



కేసముద్రం,జనవరి 17, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం నుండి హైదరాబాద్ కు కారులో వెళుతుండగా మార్గ మధ్యలో రాయగిరి సమీపంలో గురువారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని వెంకట్రాం తండాకు చెందిన భూక్య సంతోష్ భార్య అనూష, కూతురు చైత్ర దుర్మరణం చెందిన విషయం పాఠకులకు విధితమే. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్,డీసీసీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి తో కలిసి శుక్రవారం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.మృతుల కుటుంబాలను పరామర్శించిన వారిలో టీపీసీసీ గుగులోత్ దస్రూ నాయక్, కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు,రోడ్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ జిల్లా డైరెక్టర్ రావుల మురళి, కాంగ్రెస్ పార్టీ ఇనుగుర్తి మండల అధ్యక్షులు కూరెల్లి సతీష్, సీనియర్ నాయకులు బండారు వెంకన్న, బండారు దయాకర్, మార్కెట్ డైరెక్టర్ చిదురాల వసంతరావు తోపాటు పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.

# మందకృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలికేందకు బయలుదేరిన ఎమ్మార్పీఎస్ నాయకులు.








కొత్తగూడ, జనవరి 17 (మేజర్ న్యూస్ ( సూర్య )మాదిగ జాతి అభ్యున్నతికి అహర్నిశలు పోరాటం చేసి ఎస్సీ వర్గీకరణ ఎ బి సిడి వర్గీకరణకు బాటలు వేసిన, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగకు ఘన స్వాగతం, గా సన్మానించనున్నట్లు ఎమ్మార్పీఎస్ కొత్తగూడ మండల అధ్యక్షులు చింత అనిల్ పేర్కొన్నారు.శుక్రవారం నాడు మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో లో నిర్వహిస్తున్న "లక్ష డప్పులు,వేల గొంతులు" కార్యక్రమం లో కొత్తగూడ మండల ఎమ్మార్పీఎస్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఇండియన్ పెట్రోల్ బాంక్ నుండి మహబూబాబాద్ రోడ్డు వరకు భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చింత అనిల్ మాట్లాడుతూ 30 ఏళ్ల నుండి మాదిగ కులానికి జరుగుతున్న అన్యాయాలపై న్యాయపరంగా పోరాటం చేసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పోరాట ఫలితంగా కోర్టు ఎస్సీ వర్గీకరణకు తీర్పునివ్వడంతో ఢిల్లీకి వెళ్లి ఎస్సీ రిజర్వేషన్ కు కృషి చేసిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తోపాటు కేంద్ర మంత్రులను వివిధ రాజకీయ పార్టీల నాయకులు కృషిచేసిన ప్రతి ఒక్కరిని కలిసి కృతజ్ఞతలు తెలిపి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు ఎస్సీ వర్గీకరణ సాధన కర్త మంద కృష్ణ మాదిగ మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి వస్తున్న సందర్భంగా ఆయనకు ఘనస్వాగతం పలికి శాల్వాలతో పూలమాలతో సన్మానం చేయనున్నట్లు, ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మిడతపల్లి యాకయ్య, తీగల ప్రేమ్ సాగర్, రాయుడు, గుగ్గిళ్ళ యాకయ్య, గుడెల్లి రవి, విక్రమ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు..

# సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన



కేసముద్ర,జనవరి 17, మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో శుక్రవారం కేసముద్రం ఎస్ ఐ మురళీధర్ రాజ్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మురళీధర్ రాజ్ మాట్లాడుతూ...లైసెన్సు లేకుండా వాహనాలు నడపవద్దని, ద్విచక్ర వాహనం నడిపేవారు విధిగా హెల్మెట్ ధరించాలని,ట్రిపుల్ రైడింగ్ చేయరాదని తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తుల నుండి వచ్చిన ఫేక్ ఫోన్ కాల్స్ స్వీకరించవద్దని ఎస్ ఐ మురళీధర్ రాజ్ ప్రజలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ మురళీధర్ రాజ్ తో పాటు పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



### ఏఎంసీ వైస్ చైర్మన్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోత్ భట్టునాయక్

దంతాలపల్లి,జనవరి 17 (సూర్య మేజర్ న్యూస్): ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఏఎంసి వైస్ చైర్మన్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతు భట్టు నాయక్ అన్నారు.శుక్రవారం మండలంలోని వేములపల్లి,పంతులు తండా గ్రామాలకు చెందిన అవుదొడ్డి ఎల్లయ్య, భానోతు సుధారాణి లబ్ధిదారులకు,ప్రభుత్వ విప్,డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశానుసారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చినటువంటి చెక్కులను,ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని,పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతుందని,గత సంవత్సరం క్రితం తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించారని, గడచిన ఏడాదిలో నియోజకవర్గానికి 200 కోట్ల నిధులను మంజూరు చేయించి అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్ళాలా ముందుకు తీసుకెళుతున్నటువంటి ఘనత ఎమ్మెల్యే రామచంద్రనాయక్ కి దక్కుతుందన్నారు.అనంతరం వేములపల్లి చెక్ డ్యాం ని పరిశీలించారు

## ఉద్యమకారుల ఫోరంమండలఅధ్యక్షులుగా

## కుమ్మరికుంట్ల మౌనేందర్



నెల్లికుదురు జనవరి 17 మేజర్ న్యూస్(సూర్య) తెలంగాణరాష్ట్ర సాధనలోఉద్యమకారుల పోరాట శ్రమ ఎంతో ఉందని ఉద్యమకారులమండల అధ్యక్షులుకుమ్మరికుంట్ల మౌనేందర్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని అతిథి గృహంలో తెలంగాణ ఉద్యమకారులమండల కమిటీని మానుకోట ఉద్యమకారులఫోరంజిల్లా అధ్యక్షులు ముద్దసానివెంకటేశ్వర్లు,తొర్రూరు డివిజన్ అధ్యక్షులుఅన్నపురం వెంకన్న గౌడ్ పాల్గొని మండల అధ్యక్షులుగా కుమ్మరి కుంట్ల మనేందర్,ప్రధాన కార్యదర్శిగా కసరబోయిన విజయ్ యాదవ్,ముఖ్య సలహాదారులుగా మద్ది వెంకన్న,జిలకర యాలాద్రిలనుఎన్నుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూజనవరి 19నచలో మానుకోట తెలంగాణ ఉద్యమకారులఫోరం ర్యాలీకి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## పట్టు పరిశ్రమల

## సహాయాధికారిగా రషీద్



భీమదేవరపల్లి, జనవరి 17(మేజర్ న్యూస్ సూర్య):కరీంనగర్ జిల్లా పట్టు పరిశ్రమల సహాయ అధికారిగా మహమ్మద్ రషీద్ పదోన్నతి పొందారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రషీద్ హుజురాబాద్ డివిజన్ సెరికల్చర్ అధికారిగా విధులు నిర్వహిస్తున్నాడు. జూలై 2024 నుండి జిల్లాలో ఒకే ఒక అధికారిగా పట్టు సాగు చేస్తున్న రైతులకు సలహాలు సూచనలు అందిస్తూ పట్టు పరిశ్రమ అభివృద్ధికి కృషి చేశాడు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు హుజురాబాద్ మండలం చిన్నపాపయ్యపల్లి, రంగాపూర్, గ్రామాలకు ప్రత్యేక అధికారిగా పనిచేశారు. శాఖ పరమైన అర్హతలు ఉన్నందున రషీద్ సహాయ పట్టు పరిశ్రమ అధికారిగా పదోన్నతి కల్పిస్తూ డైరెక్టర్ ఆఫ్ సెరికల్చర్ యాస్మిన్ భాష ఉత్తర్వులు జారీ చేశారు.

# టీవీఎసి జేఏసీ ఆధ్వర్యంలో ఆర్టిజన్ కార్మికుల రిలే నిరాహార దీక్షలు



మొగుళ్ళ పల్లి జనవరి 17 మేజర్ న్యూస్ (సూర్య )టివి ఎస్ ఎన్పిడీసీఎల్ సర్కిల్ల్ చైర్మన్ తిప్పారపు రాజు కన్వీనర్ మోత్కూరి కోటి ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ మోత్కూరి కోటి మాట్లాడుతూ 19666 మంది విద్యుత్ ఆర్టిజన్ కార్మికులను చదువుకు తగ్గట్టు ఐటిఐ చేసిన వారిని జేఎల్ఎం గా డిగ్రీ చదివినవారిని జూనియర్ అసిస్టెంట్గా పదోతరగతి చదివిన వారికి ఆఫీస్ సబర్డినేట్టుగా కన్వర్షన్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సంస్థలో ఒకటే సర్వీస్ రూల్స్ ఉండాలని వేరువేరు సర్వీస్ రూల్స్ తొ స్టాండింగ్ ఆర్డర్ వల్ల ఆర్టిజన్ కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుంది అని తెలిపారు విద్యుత్ శాఖలో కాంట్రాక్ట్ కార్మికులను పర్మనెంట్ చేసుకోవచ్చని హైకోర్టు ఉత్తర్వులు కూడా ఉన్నాయి గత ప్రభుత్వం విద్యుత్ శాఖలో 23 వేల ఆర్టిజన్ కార్మికులను అసెంబ్లీ సాక్షిగా పర్మిట్ చేస్తానని చెప్పి మోసం చేసిందని ఈ ప్రజా ప్రభుత్వంలో నైనా హైకోర్టు ఉత్తర్ల ప్రకారం ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేయాలని ప్రభుత్వాన్ని యాజమాన్యాన్ని కోరారు .తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ రాష్ట్ర జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 20 తేది నుంచి 24వ తేదీ వరకు ఐదు రోజులపాటు జయశంకర్ భూపాలపల్లి జిల్లా సర్కిల్ ఆఫీస్ వద్ద శాంతియుతంగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నాము కావున సర్కిల్ పరిధిలో నీ జయశంకర్ భూపాలపల్లి డివిజన్ ములుగు డివిజన్ లో ఉన్నటువంటి ఆర్టిజన్ కార్మికులు పెద్ద ఎత్తున ఈ ఐదు రోజుల రిలే నిరాహార దీక్షలలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ కోసరి భాస్కర్ శ్రీనివాస్ మధుకర్ రెడ్డి ధనలక్ష్మి మానస రామారావు పైడయ్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ నాయకుడికి మంత్రి పొన్నం పరామర్శ



భీమదేవరపల్లి, జనవరి 17(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలుగూరి రాజు ను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం పరామర్శించారు. గత కొన్ని రోజులుగా కొలుగూరి రాజు కాలు నొప్పితో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ ముల్కనూర్ లోని ఆయన స్వగృహానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మంత్రి వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్టెంపెల్లి ఐలయ్య, నాయకులు బొజ్జపూరి అశోక్ ముఖర్జీ, చిదురాల స్వరూప, ఆదరి రవీందర్, దస్తరి శ్రావణ్ కుమార్, నారగోని నరేందర్, గుడికందుల రాజు తదితరులు ఉన్నారు.

## నీళ్లు లేక ఎండిపోయిన చెక్ డ్యాముల పరిశీలన

## - ఎమ్మెల్యే రామచంద్రనాయక్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తాం

## - - మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బట్టు నాయక్



దంతాలపల్లి జనవరి17(సూర్య మేజర్ న్యూస్)పాలేరు వాగుకు నీరు లేకా పంటపొలాలు ఎండిపోతున్నాయి అని రైతులు ఆవేదన వ్యక్తం చేయడ%శ%తో కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బట్టునాయ కుమ్మరికుంట్ల వేములపల్లి గ్రామ చెక్ డ్యాములను పరుశీలించారు డోర్నకల్ శాసన సభ్యులు రామచంద్రునాయక్ దృష్టికు తీసుకువెళ్లి నీరు పాలేరువాగుకు వచ్చేలా చోరవతీసుకుంటామని హామీ ఇచ్చేరు,ఎస్సార్ ఎస్పీ డీఈ వినయ్ కుమార్ కాంగ్రెస్ నాయకులు బాలాజీ,యకయ్య ఆవుల సురేష్,గ్రామపార్టీ అధ్యక్షుల గుండగాని సైదులు,సందు లింగయ్య,రైతులు గుమ్మడవెల్లి ఉప్పలయ్యా,గుమ్మడవెల్లి పర్షియా,సతీష్, ప్రవీణ్ రామ నరసయ్య, ఎల్లయ్య,తదితరులు పాల్గొన్నారు

## పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయుల కృషి అభినందనీయం

### పెద్ద ముప్పారం టీచర్స్ అసోసియేషన్ ఏడవ వార్షిక సమావేశం

### -దంతాలపల్లి ఎం ఈ ఓ శ్రీదేవి



దంతాలపల్లి జనవరి17 (సూర్య న్యూస్ మేజర్) మండలంముప్పారం కలాన్ ఉన్నత పాఠశాలలో నిర్వహించించి టీచర్స్ అసోసియేషన్ 7 వ వార్షికోత్సవం లో ఎం ఈ ఓ శ్రీదేవి ముఖ్య అతిదగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి 30 మంది సభ్యులముందుకు రావడం ఎంతో సంతోషకరమని అన్నారు, వారు చదివిన పాఠశాలను అబివృద్ధి చేసుకోవాలనే వారి సంకల్పం చాలా గొప్పదని వారి సేవలను కొనియాడారు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన లక్ష్మీనారాయణ, ప్రవీణ్, వంశీ కృష్ణ,వెంకన్న రవీందర్,సుమన్,నగమల్లయ్య, వెంకటేశ్వర్లు,లింగరాజు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు